అన్నివిధాల సమర్థులైన ఏజంట్లు కావాలి!
ఉగాది విడుదల
పాలవెల్లి
సజీవపిల్లల కథల మాసపత్రిక
64 పేజీలు • ఒకే రూపాయి
సంపాదకుడు: గిరిజ శ్రీభగవాన్
వివరాలకు: పాలవెల్లి, పిల్లల మాసపత్రిక, విజయవాడ-520011.

ఉదయం
విజయవాడ
సోమవారం
28-1-'74
THE ANDHRA PATRIKA
Regd VJ. NO. 49

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 60
సంచిక : 291
పుటలు : 4
వెల : 18 పైసలు

ఆరోగ్యకరమైన పుష్టికరమైన
అయిన సరిములకు
నవీన
శర్కరసంజీవిని
మిక్కిలి శక్తివంతమైన
టానిక్ & అయోడిన్
నవీన
ఔషధాలయము
కంట్రా-40

బలహీనవర్గాలకు ఏప్రిల్ నుంచి భారీగా యిండ్లస్థలాల పంపిణీ: ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 27: హరిజనులు, గిరిజనులు, సమాజంలోని యితర బలహీన వర్గాల పరిస్థితి మెరుగుదలకు ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని, అందువల్ల వివిధ పథకాలఅమలుకు పెద్దమొత్తాలు ఖర్చుపెట్టడానికి సిద్ధంగా వున్నదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు మెదక్ జిల్లా సంగారెడ్డిలో జరిగిన, ప్రజలు పెద్దసంఖ్యలో హాజరైన బహిరంగ ఎఱలో ప్రసంగిస్తూ చెప్పారు. ఈ వర్గాలకు పెద్దఎత్తున యిండ్లస్థలాల పంపిణీ వచ్చే ఏప్రిల్‌నెలలో ప్రారంభం కాగలదని, భూసంస్కరణలు కొద్దిపాటి సర్దుబాట్లతో అమలు జరుగగలవని, మిగులు భూములు, భూమిలేని పేదలకు పంపిణీ కాగలవని ఆయన తెలిపారు.

ఆరుసూత్రాల పథకం గురించి మాట్లాడుతుంటే, ఈపథకంలోని నిబంధనలను విజయవంతంగా అమలు పర్చి, రాష్ట్రంలోనిమూడు ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వం న్యాయం చేయగలదని ముఖ్యమంత్రి హామీ యిచ్చారు.

శిస్తురెమిషన్ ప్రస్తావినట్టు, ఉచిత సందర్శనాలలో ప్రభుత్వం అవసరమైన సహాయం చేస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. మార్కెట్‌లోగా చెల్లించినట్లయితే తక్కువ వీ బుణాలు, భూమిశిస్తుపై జరిమానావడ్డీని మినహాయించాలని ప్రభుత్వం యిటీవల నిర్ణయించిందని బకాయిలు చెల్లించాలని ముఖ్యమంత్రి కోరారు. బ్లాక్ మార్కెట్ దారులు, కల్తీదారులను తీవ్రంగా శిక్షించడం జరుగుతుందని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

సదాశివపేటను, మెదక్‌జిల్లాలోని మరికొన్ని ప్రాంతాలను పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాంతాలలో చేర్చినట్లు ఆయన తెలిపారు.

జిల్లా కలెక్టర్ శ్రీ మహమ్మద్‌అలీ మాట్లాడుతూ, భూమిలేని 20 వేల మంది పేదలకు 40 వేల ఎకరాల భూమి పంచిపెట్టబడిందని తెలిపారు.

జిల్లాలోని యితర ప్రాంతాలను కూడా పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాంతాలలో చేర్చవలసిందని జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ వి. నరసింహారెడ్డి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

శాసనసభ్యుడు శ్రీ పి. రామచంద్రారెడి కూడా ప్రసంగించారు. శ్రీయుతులు బి. బుచ్చయ, కె. రామరెడ్డి సభ్యులకు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రిని వివిధ సంఘాల వారు పూలమాలతో ముంచెత్తారు. శ్రీ పి. జగన్నాథరావు మాజీమంత్రి శ్రీ ఎ. మదన్‌మోహన్ సభా పలువురు సభకు హాజరయ్యారు.

తొలుత ముఖ్యమంత్రి 80 వేల రూపాయల ఖర్చుతో నిర్మించే ప్రభుత్వ బాలుర హాస్టల్ భవనానికి శంకు స్థాపన చేశారు.

---:o:---

ఫిబ్రవరి 3న రాష్ట్ర మిల్లర్ల సభ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 27: రాష్ట్ర మిల్లర్ల మహాసభ ఫిబ్రవరి 3న ఇక్కడ జరుగుతుందని శాసనమండలి సభ్యుడు శ్రీ కె. రోశయ్య ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు సభను ప్రారంభిస్తారు. ఆర్థిక మంత్రి శ్రీ మూకలరామచంద్రారెడ్డి అధ్యక్షత వహిస్తారు.

ధాన్య సేకరణ, లెవీ, పన్నులు మొదలైన అంశాలను గురించి ఈ సమావేశంలో చర్చిస్తారు.

పి. సి. సి. అధ్యక్షుడు నేడే ఢిల్లీ పయనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 27: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీ అధ్యక్షుడు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ ఈ నెల 28న విమానంలో ఢిల్లీ వెడుతున్నారు. ఫిబ్రవరి 1వ తేదీ ఉదయం యిక్కడకు తిరిగి వస్తారు. ఢిల్లీలో ఆయన ప్రధానిని, కాంగ్రెస్ అధ్యక్షుణ్ని, ముఖ్యమైన యితర కేంద్రనాయకులను కలుసుకుంటారు.

మంత్రి లక్ష్మీదేవి

హైదరాబాదు, జనవరి 27: మహిళా శిశు సంక్షేమ శాఖామంత్రిణి శ్రీమతి ఎం. లక్ష్మీదేవి జనవరి 28న రైలులో ఇక్కడ నుంచి ఢిల్లీ వెడతారు. "అయిదవ పంచవర్ష ప్రణాళికలో సమగ్రశిశుఅభివృద్ధి కార్యక్రమంపై మంత్రుల సమావేశంలోను, కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు పునర్వ్యవస్థీకరణలోను ఆమె పాల్గొంటారు. ఫిబ్రవరి 4వ తేదీ ఉదయం ఆమె యిక్కడకు తిరిగివస్తారు.

---:o:---

బియ్యం అక్రమరవాణా దార్లపై పోలీసు కాల్పులు: ఒకనిమృతి

కలకత్తా, జనవరి 27: హుగ్లీ స్టేషన్‌లో బేగంపూర్ స్టేషన్ వద్ద ఒక రైలును తగులబెట్టడానికి 300 మంది బియ్యం దొంగరవాణాదారులు చేసిన ప్రయత్నాన్ని భగ్నం చేయడానికి పోలీసులు 43 రవుండ్లు కాల్పులు జరుపగా, ఒక వ్యక్తి మరణించాడు. మరో ముగ్గురు గాయపడ్డారు.

కలకత్తా వెళ్లే బర్డ్వాన్ రైలులో భారీ యెత్తున బియ్యం దొంగ రవాణా జరుగుతున్నదన్న సమాచారం తెలిసి, పోలీసులు రైలు వద్దకు వెళ్లడంతో, అక్రమ రవాణాదార్లు పోలీసులపై దాడి చేశారని హుగ్లీ రైల్వే పోలీస్ సూపరింటెండెంట్ చెప్పారు.

రైలు పట్టాల వద్దనుంచి దొంగ వ్యాపారులు రాళ్లు విసరడం వల్ల ఒక ఆఫీసర్ సహా ఏడుగురు పోలీసులు గాయపడ్డారని కూడా ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఏడుగురిని అరెస్ట్ చేశారు.

---:o:---

బొంబాయి, జనవరి 27: ఫ్లోరాఫౌంటెన్ ప్రాంతంలో శివసేన ప్రదర్శనలు — దోసిళ్ల సందర్భంలో రాళ్ల దెబ్బల వల్ల గాయపడిన ఒకరు మరణించారు. 25 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

రాష్ట్రంలో తయారైన సరుకులపై అమ్మకం పన్ను తగ్గింపు యోచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 27: రాష్ట్రములో తయారైన సరుకులపై అమ్మకం పన్ను తగ్గించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు శుక్రవారంనాడు స్థానికంగా డిజిటల్ ఎక్స్‌టెన్షన్ కమిటీ తయారు చేసిన ఎలక్ట్రానిక్ డిస్క్ కాలుక్యులేటర్‌ను విడుదల చేస్తూ ఈ విషయాన్ని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికిగాను ఈ చర్యను ఉద్దేశిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఉత్పత్తి అయిన వస్తువులనే కొనుగోలు చేయాలని అన్ని ప్రభుత్వ శాఖలకు ఆదేశించగలమని, ఆ విధంగా రాష్ట్రంలోని పరిశ్రమలను ఇతర రాష్ట్రాల వాని పోటీ నుంచి రక్షించడానికి ఇది తోడ్పడగలదన్నారు.

కొత్త పరిశ్రమలు నెలకొల్పడంలో బ్యాంకుల పెట్టుబడి విషయంలో చిక్కులు సంభవిస్తున్నవని, ఈ విషయం పరిశీలనకు స్థానికంగా ఒక కమిటీని ఏర్పాటు చేయగలమన్నారు.

అంతకుముందు ఈ సభకు అధ్యక్షత వహించిన పరిశ్రమల మంత్రి శ్రీ పి. బసిరెడ్డి పరిశ్రమల విషయాలలో లైసెన్సులు వగైరా కార్యక్రమాలు త్వరితగతిని పూర్తి చేయడానికి జిల్లా—రాష్ట్ర స్థాయిలలో వివిధ కమిటీలను నియమిస్తుందని ప్రకటించారు.

టర్కిష్ విమానం కూలి 65 మంది దుర్మరణం

అంకారా, జనవరి 27: టర్కిష్ ఎయిర్ లైన్స్‌కు చెందిన ఒక జెట్ విమానం నిన్న బయలుదేరిన కొన్ని నిమిషాలకే ఇజ్మిర్ సమీపంలో కూలి, ప్రేలి పోయిన కారణంగా, విమానంలో ఉన్న 73 మంది జనంలో 65 మంది దుర్మరణంపాలయ్యారని అధికారులు తెల్పారు.

మండి పోతున్న విమానంనుంచి గాయపడిన ఎనిమిది మంది వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో ఎయిర్ హోస్టెస్ కూడా ఉన్నది.

ఇజ్మిర్ ప్రధాన విమానాశ్రయం మరమ్మత్తులో ఉన్నందున ఈ పోర్ ఎస్—28 ఫ్రాస్టిఫ్ విమానం కుమాహోస్ వద్ద గల సైనిక విమానాశ్రయం నుంచి బయలుదేరి వెడుతుండగా ప్రమాదం సంభవించింది.

విమానం రన్‌వేను విడిచి పైకి లేవగానే ఎడమ రెక్క పైపు బరిగిందనీ, ఆ తరువాత కొన్ని సెకనులలో ప్రేలి పోయి మంటలు పైకైందనీ చూచిన వారు ఒకరు చెప్పారు.

దుర్మరణం పాలైన వారిలో ఆరుగురు విదేశీయులు, విమానం కేప్టెను, ముగ్గురు పసిబిడ్డలు ఉన్నారనీ అధికారులు చెప్పారు. మిగతా వారిలో చాలామంది జర్మనీకి వెడుతున్న టర్కిష్ కార్మికులు, వారి కుటుంబాలవారు అని అధికారులు వివరించారు.

---:o:---

ఎరువుల అక్రమ రవాణా: 15 రోజుల జైలుశిక్ష

వెల్లూరు, జనవరి 27: ఆర్కాటుజిల్లా నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరుజిల్లాకు రు. 33 వేల కిమ్మటు చేసే 308 బస్తాల రసాయనిక ఎరువులను దొంగరవాణా చేయడానికి ప్రయత్నించిన ఎనిమిది మందిని పోలీసులు అరెస్టు చేసి కేసులు పెట్టగా, 15 రోజులు చొప్పున వీరికి జైలు శిక్షలు విధించడం జరిగింది. ఈ సందర్భంలో రెండు లారీలను కూడా పోలీసులు పట్టుకున్నారు.

అధికారభాషగా తెలుగు: టైపురైటర్ల ఆవశ్యకత

విజయవాడ, జనవరి 27: గ్రామ స్థాయి నుండి ప్రభుత్వ స్థాయి వరకు ఉత్తమ ప్రత్యుత్తరాలు తెలుగులోనే పరిపాలనావ్యవహారాలకు సంబంధించి జరపాలన్నది ప్రభుత్వం భావన అని, అధికార భాషా చట్టం అమలుకు సంబంధించి పరిస్థితి పరిశీలనకు ఒక సంఘాన్ని వేయాలని ప్రభుత్వం యోచిస్తున్నదని విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు ఆంధ్రప్రదేశ్ టెక్నికల్ కమర్షియల్ ఇన్‌స్టిట్యూట్ సంఘం సమావేశానికి అధ్యక్షత వహిస్తూ పేర్కొన్నారు.

కార్మిక శాఖామంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాసు ప్రారంభోత్సవం గావిస్తూ, పారిశ్రామికంగా అభివృద్ధి జరగాలని అందుకు పారిశ్రామిక ప్రశాంతి అవసరమని అన్నారు.

శ్రీ ఆర్. బాలకోటేశ్వరరావు స్వాగతం చెప్పారు. శ్రీ వి. ఎస్. నారాయణ, శ్రీ కె. మధుసూధనరావు వినతిపత్రం సమర్పించారు. ముఖ్య అతిథి శ్రీ సుంకర కనకారావు ప్రసంగించారు.

శ్రీ బి. హెచ్. వి. ఎల్. నారాయణ వందన సమర్పణ చేశారు.

---:o:---

వైద్య కళాశాలల అక్రమ ప్రవేశాల దర్యాప్తు అధికారి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 27: విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎన్. రామేశన్‌ను వైద్య కళాశాలలో అక్రమ ప్రవేశాలగురించి దర్యాప్తు జరపడానికి రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక అధికారిగా నియమించింది.

రాజధానిలో రిపబ్లిక్ దినోత్సవకవాతు: పోలీసుఅధికారులకు రాష్ట్రపతి పతకాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 27: మహాత్మా గాంధి చూపిన బాటను ప్రజలు అనుసరించాలనీ, దేశ ప్రగతికి సమైక్యంగా కృషి చెయ్యాలనీ రాష్ట్ర గవర్నరు శ్రీ ఖందూభాయ్‌దేశాయ్ నిన్న ఉదయం సికిందరాబాద్‌లోని పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో రిపబ్లిక్ దినోత్సవ పెరేడ్‌ను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

పాశ్చాత్య దేశాలను గుడ్డిగా అనుకరించక, స్వదేశీ ఉద్యమ లక్ష్యంతో పురోగమించాలని గవర్నరు హితవు చెప్పారు.

శ్రీ దేశాయ్ పోలీసు పెరేడ్ గ్రౌండానికి రాగా ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు స్వాగతం చెప్పి, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. భగవాన్ దాస్‌ను, ఇతర ప్రముఖ అధికారులను పరిచయం చేశారు.

ఆంధ్ర సబ్ ఏరియా కమాండర్ బ్రిగేడియర్ బలచంద్రన్ వెంట రాగా గవర్నరు పెరేడ్‌ను పర్యవేక్షించి, సైనిక వందనం స్వీకరించారు. కర్నల్ ఎ. డి. మోహిని (సికిందరాబాద్‌లోని ఎ. బి. సి. సెంటర్ కమాండెంట్) పెరేడ్‌కు నాయకత్వం వహించారు.

గవర్నరు తమ ప్రసంగం ప్రారంభంలో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శుభాభినందనలు తెల్పుతూ, రాష్ట్రంలో ప్రశాంత పరిస్థితి పునరుద్ధరింపబడి, ప్రజా ప్రభుత్వం ఏర్పడి, శాసనసభ సమావేశాలు ప్రారంభం కావడం ముదావహమన్నారు.

పరిశ్రమలను విరివిగా నెలకొల్పడం ద్వారా నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని అధిక ధరలు, అక్రమ లాభార్జన, బ్లాక్ మార్కెటింగ్‌లను అరికట్టాలని, ప్రజల సహకారం లేనిదే ప్రభుత్వం ఈ పని చేయజాలదని గవర్నరు తమ ప్రసంగంలో పేర్కొన్నారు. ప్రగతి సాధనకు, శాంతి భద్రతలు ప్రధానావశ్యకమని ఆయన అన్నారు.

ప్రశంసనీయంగా తమ కర్తవ్యాన్ని నిర్వహించిన పోలీసు అధికారులకు రాష్ట్రపతి పోలీసు పతకాలు బహూకరించారు.

శ్రీయుతులు కె. జి. ఎర్రడే (పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్) జనరల్, రైల్వేస్, (క్రైమ్), (టయినింగ్), ఎం. సత్యనారాయణ నాయుడు (డి. ఎస్. పి.), జి. శ్రీరామమూర్తి (డి. ఎస్. పి.), మిర్జాఖిజిర్‌బేగ్ (సర్కిల్ ఇన్‌స్పెక్టర్), జి. జగ్గారావు (సర్కిల్ ఇన్‌స్పెక్టర్), గురుముక్‌సింగ్ (సబ్ ఇన్‌స్పెక్టర్) వి. వెంకటేశ్వరరావు (సబ్ ఇన్‌స్పెక్టర్), పి. కృష్ణ మూర్తి (సబ్ ఇన్‌స్పెక్టర్)లకు పతకాలు లభించాయి.

తమ కర్తవ్య నిర్వహణలో విశేషమైన సాహసాన్ని ప్రదర్శించిన హవల్దార్ వేజర్ శ్రీ వి. రామచంద్రన్ (ఆంధ్ర స్పెషల్ పోలీస్, 6వ బెటాలియన్, మంగళగిరి), శ్రీమన్, బహదూర్‌నాయక్ (ఒకటవ బెటాలియన్, పోలీసు, హైదరాబాద్)లకు కూడా పోలీసు పతకాలుబహూకరించారు. ఆశేష ప్రజానీకం ఈఉత్సవాలను తిలకించడానికి పోటెరయ్యారు.

బందరులో

బందరులో పురపాలకసంఘ కార్యాలయ ముపై ప్రత్యేకాధికారి శ్రీ ఎన్. మంగాచార్య జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

పోలీసు పైదానంలో జిల్లా కలెక్టరు శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదనపు పోలీసు సూపరింటెండెంట్ శ్రీ సుకుమార్ అధ్యక్షతన సాయుధ పోలీసులు, ఎన్. సి. సి. హోమ్‌గార్డ్స్, స్కౌట్లు, గైడ్లు కవాతు చేశారు. సాయంత్రం పురమందిరంలో జిల్లా కలెక్టరు అధ్యక్షతను సభ జరిగింది. సర్వశ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు (జిల్లాపరిషత్ అధ్యక్షుడు), కాశీనాధుని పూర్ణచంద్రరావు, కొడాలి ఆంజనేయులు ప్రసంగించారు. ఆనంతరం గఫార్ అండ్ పార్టీ వారు, నిర్మలా కాన్వెంట్ పిల్లలు, పద్మశ్రీ వేదాంతం సత్యనారాయణ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

తిరుపతిలో 25 కిలోల బంగారం

తిరుపతి, జనవరి 27: నాలుగులక్షల రూపాయల విలువగల 25 కిలోల బంగారు ఆభరణాలు ఒక తాకట్టుదారుని నుండి కేంద్ర ఎక్సైజు అధికారులు దాడి జరిపి పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. (స్వ. వి.)

శ్రీకాకుళం చరిత్ర

బందరు, జనవరి 27: "700 సంవత్సరాల క్రింద ఆంధ్రకు రాజధానిగా ప్రసిద్ధి చెంది, చరిత్రాత్మకమైనది దివి తాలూకాలోని శ్రీకాకుళం. దాని చరిత్ర గ్రంథ రూపంలో తేవాల్సిన అవసరాన్ని విద్యాశాఖ గుర్తించింది. ఈ విషయంలో శ్రద్ధాసక్తి గలవారు ఈ చరిత్ర గ్రంథ రూపంలో వచ్చేందుకు సహకరించాలి" అని విద్యాశాఖ మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణ రావు నిన్న శ్రీకాకుళం సభలో అన్నారు.

మంత్రి శ్రీ మండలిచే ఆలయ మర్యాదల నిరాకరణ

బందరు, జనవరి 27: దివి తాలూకాలోని శ్రీకాకుళంలో అత్యంత ప్రాచీనమైనదీ ఆంధ్రరాజుల పరిపాలన నాటిదైన శ్రీ కృష్ణదేవరాయలకు ప్రీతికరమైన శ్రీకాకుళేశ్వర స్వామివారి ఆలయాన్ని, విద్యాశాఖ మంత్రి నిన్న సందర్శించినప్పుడు ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో స్వాగతం యివ్వాలనుకుంటే వారి ఆశను మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు నిరాశ చేశారు.

మంత్రులకు ఆలయ మర్యాదలైన పూర్ణకుంభస్వాగతం యివ్వటం సామాన్య ప్రజను గంటలకొలది నిలువుంచటం, పూజల పేరుతో ఎక్కువకాలం మంత్రులతో గడపటం తనకు యిష్టంలేదని, హారతి యివ్వటంచాలని శ్రీ మండలి అన్నారు. అంతేగాక శ్రీకాకుళేశ్వరస్వామి, రాజ్యలక్ష్మి అమ్మవారు, కేశవస్వామి వారి దర్శనం, తీర్థ, ప్రసాదాలు స్వీకరించటం అంతా ఏడు నిమిషాల్లో ముగింపు చేయించారు. మంత్రి.

మంత్రికి సర్వశ్రీ తిరుమలశెట్టి కుమార స్వామినాయుడు (సమితి అధ్యక్షులు) తుమ్మల వెంకటసుబ్బయ్య (సమితి అధ్యక్షులు) ఆలయ మేనేజరు శ్రీ కోనేరు వెంకటరావులు మామూలు స్వాగతం యివ్వారు. శ్రీ పారుపల్లి రాజేశ్వరరావు ఆలయ ప్రాధాన్యత, చరిత్రక్లుప్తంగా మంత్రికి వివరించారు.

ఈ ఆలయానికి నిర్వాహకులు సరిగా సరుగులు దిద్దటంలేదని, ఘనసాయం వచ్చే భూములున్నా ఆలయంలో శ్రద్ధ చూపటం లేదని కొందరు తెలుపగా చెప్పుకోదగ్గ ఆదాయం లేదని, నిర్వహణ కష్టమవుతున్నదని ఆలయ మేనేజరు శ్రీ కోనేరు వెంకటరావు అన్నారు. (స్వ. వి.)

హైదరాబాద్ నగరాభివృద్ధి సంస్థ: ఏప్రిల్ 1కి ఏర్పాటు: ముఖ్యమంత్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 27: ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న సాయంత్రం కాలాడేరా (మలక్ పేట) లో పేదల కోసం కట్టిన 96 ఇళ్ళకు ప్రారంభోత్సవం చేస్తూ, ముసీకివాడ నిర్మూలనకు, పేదలకు ఇళ్ళు నిర్మించడానికి ప్రభుత్వం పెచ్చు ప్రాధాన్యం యిస్తుందని ప్రకటించారు.

నగర పాలక సంఘం ఒక్కటే ఈ కార్యక్రమం నిర్వహించలేనందువల్ల నగరాభివృద్ధి సంస్థ ముసీకివాడ నిర్మూలన సంస్థకూడా ఏర్పాటు చేయబడుతున్నాయని, వందలాది గాక, వేలాది, లక్షలాది ఇళ్ళు అవసరమై ఉన్నాయని ఆయన చెప్పారు.

పురపాలక వ్యవహారాల మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించారు. నగర పాలక సంఘం ప్రత్యేకాధికారి శ్రీ కె. సుబ్రహ్మణ్యం గత ఆయిదేళ్ళలో నగర పాలక సంఘం పేదలకోసం రెండువేల ఇళ్ళు కట్టిందనీ, ఐదు కొద్దిమాసాలలో మరో 600 ఇళ్ళు తయారవుతున్నాయనీ చెప్పారు. కాలాడేరా పథకానికి రు. 6 లక్షల 72 వేలు ఖర్చు అయ్యాయనీ, నెలకు రు 26 అందుకో వారి వద్ద నుంచి అద్దె తీసుకుంటారని చెప్పారు.

ఆనేక సంస్థల తరపున ముఖ్యమంత్రికి, పురపాలకశాఖామంత్రికి పుష్పమాలలు సమర్పించారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు మాట్లాడుతూ నగర పాలక సంఘం రస్తాలు, నీటి సరఫరా, మురుగుపారుదల సౌకర్యాలు చేయవలసి ఉన్నదని, నగరాభివృద్ధి ఒక్క పురపాలక సంఘం వల్లనే సాధ్యపడేటట్లులేదనీ, అందుకే వచ్చే ఏప్రిల్ 1వ తేదీ నుంచి నగరాభివృద్ధి సంస్థ ఏర్పడు తోందని చెప్పారు. బొంబాయి, మద్రాసు, కలకత్తా, మాదిరి హైదరాబాద్ కూడా సుందర సుందర నగరంగా ఏర్పడాలన్నారు. నన్నులు సరిగా ప్రజలు చెల్లించాలని, నగర పాలక సంఘం ఆదాయం నిబ్బంది జీతాలకే చాలడం లేదని, ఆర్థిక వనరులుకూడా పెంచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

పురపాలక శాఖా మంత్రి శ్రీ సుబ్బారాయుడు మాట్లాడుతూ నిబ్బంది చాలా శ్రద్ధగా పనిచేయవలసి ఉన్నదని ప్రజల సహకారంకూడా అవసరమనీ వివరించారు.

ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీ సూర్యారావు స్వాగతం చెప్పారు. శాసనసభ్యులు శ్రీమతి సరోజినిపుల్లారెడ్డి ఈ ఇళ్లు కొన్నాళ్ళు అద్దెకు తీసుకొని ఇళ్లలో వుండేవారికి కేటాయించడానికి ముఖ్యమంత్రి అంగీకరించినందుకు తమ కృతజ్ఞతాదాలు తెలిపారు.

---:o:---

త్రిచూర్, జనవరి 27: శ్రీ రాజగోపాలన్ (వయస్సు 38) అనే ఉపాధ్యాయుడు, ముఖ్యమంత్రి శ్రీ అచ్యుత మీనన్ కు చేసినట్లుగా ప్రజకల్ బస్సు ప్రమాదంలో మరణించిన పది మందిలో ఒకరుగా వున్నారు.

కొత్త వాణిజ్య నౌక జలప్రవేశం

విశాఖపట్నం, జనవరి 27: "ఇండియన్ ఎన్‌డ్యూరెన్స్" అనే వాణిజ్య నౌకను ఇక్కడ నిన్న ఉదయం ప్రారంభోత్సవం జరిగింది. స్థానిక హిందూస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రంలో ఇండియన్ స్టీమ్‌షిప్ కంపెనీవారి కోసం దీనిని నిర్మించారు. వీరు నిర్మించబోతున్న రెండు వాణిజ్య నౌకలలోను ఇదొకటి.

కచ్చతీవుపై నిర్ణయం జరగలేదు: సిరిమావో వివరణ

న్యూఢిల్లీ, జనవరి 27: కచ్చతీవు గురించి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో తాము చర్చించినప్పటికీ, దీని విషయంలో నిర్ణయం మేమా జరగలేదని శ్రీలంక ప్రధాని శ్రీమతి సిరిమావోబండారనాయకే నేడిక్కడ చెప్పారు.

అయిదు రోజులపాటు యిక్కడ వున్న అనంతరం యిక్కడనుంచి బయలుదేరేముందు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, పొరుగు త్వం లేని భారతీయ సంతతి వారి విషయం కూడా శ్రీమతి గాంధితో తాము చర్చించామని ఆమె తెలిపారు.

భారతీయ సంతతి వారిని గురించి చర్చల ఫలితం కాలక్రమాన వెల్లడించబడగలదని ఆమె అన్నారు.

ఇక్కడ వున్న రోజులు తమకు "ఉల్లాసంగా" గడిచాయని, శ్రీమతి బండారనాయకే చెప్పారు. తమ యాత్ర, శ్రీమతి గాంధితో తాము జరిపిన "ఉపయుక్తమైన చర్చలు" ఉభయ దేశాల మధ్య స్నేహ పూర్వకసంబంధాలను మరింత బలపర్చగలవన్న ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు.

న్యూఢిల్లీ, జనవరి 27: అగ్రరాజ్యాలు హిందూమహా సముద్ర ప్రాంతంలో అణ్వస్త్ర సంబంధమైన కార్యకలాపాలు సాగించగల వన్న భయాన్ని శ్రీలంక ప్రధాని శ్రీమతి సిరిమావోబండారనాయకే నిన్న వ్యక్తం చేశారు.

టెలివిజన్ యింటర్వ్యూలో మాట్లాడుతూ, యుద్ధ కాలంలో ఏ అగ్రరాజ్యానికి తమ ప్రభుత్వం శ్రీలంక రేవుల్లో విడిసే సదుపాయం గాని, మరే యితర సదుపాయం గాని సమకూర్చలేదని ఆమె స్పష్టం చేశారు.

హిందూమహాసముద్రం గస్తీ విషయంలో శ్రీలంక అగ్రరాజ్యాల మధ్య వివక్ష చూపుతున్నదా అని అడగ్గా, యింతవరకు ఆ పని చేయలేదని శ్రీమతి సిరిమావో సమాధానమిచ్చారు.

పెర్లకు ప్రతిగా ఆటోమొబైల్ విడిభాగాలు ఫానెల్ ఉత్పత్తికి భారత్ సమిష్టి సంస్థ ఏర్పాటు విషయంలో శ్రీలంకకు ఆసక్తి కలదని ఆమె మరొక ప్రశ్నకు జవాబుగా చెప్పారు. ఈ విషయంలో చర్చ కొనసాగుతున్నదని ఆమె తెలిపారు.

భారతీయ సంతతి వారి బదలాయింపునకు సంబంధించి 1964 లో కుదిరిన ఒప్పందం గురించి ప్రస్తావిస్తూ, ఈ విషయంలో శ్రీలంక ప్రజల భావాలు యిపుడు చాలా భాగం లుప్తమై పోయినవనీ శ్రీమతి సిరిమావో అన్నారు. అయితే భారత్‌నుంచి తాము వెళ్లేలోపల ఒక పరిష్కారం కనుగొనగలమన్న విశ్వాసాన్ని ఆమె వ్యక్తం చేశారు.

బచ్‌వత్ సంఘం తీర్పువల్ల ఆంధ్రకు అన్యాయం — విశ్వనాథం ప్రభృతుల హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 27: కృష్ణాజలాల పంపిణీ విషయమై బచవత్ సంఘం తీర్పు వల్ల మన రాష్ట్రానికి చాలా నష్టం కలిగిందని రాష్ట్రప్రభుత్వం దానిపై సరాలంలో మన అభ్యంతరాలను తెలియజేసి మనకు నష్టం కలుగకుండా చూడాలని శ్రీ తెన్నేటి విశ్వనాథం వేడిక్కడ సూచించారు.

స్థానిక ప్రెస్‌క్లబ్ ఆడిటోరియంలో జరిగిన ఒక సమావేశంలో శ్రీ విశ్వనాథం మాట్లాడుతూ, ఈ ట్రిబ్యునల్ తీర్పు ఫలితంగా మనకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు రెండవ దశ నిర్మాణానికి ఎంత మాత్రం నీరు లేకుండా పోతుందన్నారు.

1951 నుంచి పైనూరు, మహారాష్ట్ర, ఆంధ్ర మధ్య కృష్ణాజలాల పంపిణీ వివాదాన్ని గురించి శ్రీ విశ్వనాథం విశదీకరిస్తూ 1951 లో కుదిరిన ఒప్పందం ప్రకారమే ఆంధ్రకు 988 టి. ఎం. సి. నీరు రావలసి ఉండగా, ఇప్పటి ట్రిబ్యునల్ తీర్పు వల్ల అది 800 టి. ఎం. సి. కి తగ్గి పోవడం విచారకరమన్నారు. ఈ ట్రిబ్యునల్ తీర్పులో పేర్కొన్న మిగులు నీరు అనేది ఒకటి ఉండదని, అందుచేత మిగులు నీరు ఆంధ్ర వాడుకునే ప్రశ్న లేదనీ ఆయన పేర్కొంటూ, బచవత్ సంఘం తీర్పు న్యాయంతో కూడినదిగా గాక, రాజకీయోద్దేశంతో కూడినదిగా ఉన్నదన్నారు. ఈ తీర్పును మనం తీవ్రంగా పరిగణించాలనీ, దీనికి అభ్యంతరాలు తెల్పడానికి ఇంకా రెండు నెలలు మాత్రమే గడువు ఉన్నందున ఈ లోగా మన అభ్యంతరాలు తెలియజేయాలన్నారు.

శ్రీ పి. ఎ. చౌదరి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ భవిష్యత్తు ఈ సమస్యపై ఆధారపడి ఉన్నదన్నారు. ఈ తీర్పు వల్ల తెలుగు వారికి తీవ్ర నష్టం కలిగిందని, ఆయన సాధారణంగా విపులీకరిస్తూ హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం గాని, రైతులు గాని దీనిని సవాలు చేయవచ్చునన్నారు.

శాసనమండలి సభ్యుడు శ్రీ నిడర్తి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఈ తీర్పు వల్ల ముఖ్యంగా రాయలసీమకు తీవ్ర నష్టం కలిగిందని దీనిపై మనం ఆందోళన చేయాలనీ అన్నారు.

జనసంఘ పక్ష

ఉబ్బసంతో బాధపడువారు

లేదు 6—2—74 పూర్తిమనాటి రాత్రి ప్రఖ్యాత హిమాలయ అవుషధం పాలతో సేవించిన ఉబ్బసం, గుండెపడేశం, దగ్గు తగి పోవును. ఇంగ్లీషులో వెంటనే వ్రాయండి.

Sri Mahatma Sidh Baba
Sewa Ashram chitrakot (UP)

మెషినరీ అమ్మకము

కిర్లోస్కర్ (షిమోగా) రకము ప్రెషన్ ఎగుమతి నమూనా తేలు యంత్రము లు మా వద్ద హంసిద్ధముగా నున్న స్టాకు నుండి లభించును. వాయిదాల విధానముపై చెల్లింపు వసతులు వెంటనే యేర్పాటు చేయబడును. స్వరూపముగా చూచి సంతృప్తి చెందుటకై మా షో రూమునకు విచ్చేయండి. Modi, 28/III, Post Office Street, Madras-1.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రహదార్లు మరియు భవనముల శాఖ

చిట్ట టెండరు నోటీసు

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వి. డబ్ల్యు. డి. రహదార్లు మరియు భవనములు శాఖ వారి కార్యాలయము, మచిలీపట్నము.

ది. 27—2—1974 సాయంత్రము 2—00 గం. ల వరకు స్పెషల్ యిన్ కిక్యూటివ్ ఇంజనీరు రహదార్లు మరియు భవనములశాఖ కృష్ణా డివిజను మచిలీపట్నము వారి ఆఫీసులో గవర్నమెంటు రహదార్లు 1973—1974 సంరక్షణ పనుల నిమిత్తము సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండరు ఆఫీసులో 2—05 కి. తెరువబడును.

టెండరు ఫారములు కొత్త నిబంధనల ప్రకారము కాంట్రాక్టర్లుగా, రిజిష్టరు (I నుండి IVవ తరగతి వరకు) అయినవారి! మాత్రము యివ్వబడును. టెండరు ఫారము పంపుయువారు యింజనీరు వారిపేర ప్రతి ఒక్క ఫారమునకు రు. 15.60 (III అదరు రెమి చెల్లు ఇంజనీరు వారిపేర కట్టి 19—2—74 వ తారీఖు లోపున పంపవలెను. ఈ సొమ్ము ఎట్టి పరిస్థితులలోను వాపసు యివ్వబడదు.

టెండరు ఫారము 21.2.74 నుండి 26.2.74 వరకు పై నుదహరించిన ఆఫీసు నుండి పొందవచ్చును.

ప్రతి టెండరు ధరావతు సొమ్ముకు చలానా మరియు సేల్సుటాక్సు మరియు ఇన్‌కంటాక్సు సర్టిఫికేట్లు జతపర్చవలయును. ధరావతు లేనట్టి మరియు అలస్యముగా వచ్చిన టెండర్లు పరిగణింపబడవు.

టెండర్లను పరిశీలించుటలో అన్ని విధములైన అధికారములు ఇంజనీరు వారికి గలవు. కొద్ది కాలములో పూర్తి వివరములతో నోటీసు కార్యాలయము నుండి తెలుపబడును. పలయువారు పరిశీలించి టెండరు ఫారము తీసికోవలెను.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,
(ఆర్ & బి) కృష్ణా.

శ్రేష్ఠమైన ...

బియ్యం సరకులు, పిండి సరకులు, డిపార్టుమెంటల్ స్టోర్సు, కాఫీ గ్రైండ్సు & రోస్టర్సు, లోటరీ & పింటో అలాయ్ మిల్సు, మెకానికల్ పౌడింగ్ పాత్రలు, డీలక్సు కేటర్సు, డిపార్టుమెంటు స్టీల్సు, సర్జికల్ (సేమియా) & మిక్చర్ మిషినరీలు, పోలియుమాల & రాడ్ యిమాలు పుల్లీలు, కౌంటర్ స్కేలింగ్, రాల్ బేరింగులు & బ్లాకులు, రింగు ఆయిల్ బేరింగులు & బ్లాకులు, 8'×3'×220 P. S. షీట్లు, రబ్బర్, ప్రతి & స్పాంజ్ బ్రాండ్ 100% ప్యూర్ హార్స్ బెల్టింగులు, వగైరా వగైరాలు మాతో సంప్రదించండి.

NAVINCHANDRA & CO.,
18, LINGHI CHETTY STREET,
MADRAS—1.
(ఫోన్ నెంబరు : 24595)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పౌడి అభివృద్ధి శాఖ

కర్నూలు డైయిరీ, కర్నూలు

టెండరు ప్రకటన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైయిరీ కర్నూలు మేనేజరుగారిచే పైన్ దుకూరుమండి కర్నూలుకు పాల్ పౌడర్ ఆర్డర్ పై సరఫరాకు 30—1—74 సాయంత్రము 3 గం. ల వరకు సీలువేసిన టెండర్లు కోరడమైనది.

పని వివరములు	లారీ తిరగవలసిన దూరము.	డిపాజిట్టు కట్ట వలసిన మొత్తము
పైదుకూరు పాలశీతల కేంద్రమునుండి పాల పౌడ్రాన్నంను కర్నూలుకు తీసుకుని వచ్చుటకు తిరిగి ఖాళీ క్యానులను తీసుకుని పోవుటకు.	దాదాపు 330 కి. మీ. రోజుకుదాను పోను దూరము	రూ. 1000 (వెయ్యి రూపాయలు)

2. టెండర్లు 30—1—74 సాయంత్రము 3—30 గం.లకు టెండరుదారులు లేక వారి తరఫున వచ్చినవారి సమక్షమున తెరువబడును.

3. టెండరు గేటు ప్రతియొక్క కి. మీటరుకు ఎంతరావలయునో తెలుపవలయును.

4. టెండరుదారులు రూపాయలు వెయ్యి (అక్షరాలా వెయ్యి రూపాయలు) రెవెన్యూ డిపాజిట్టు క్రింద జమకట్టి, ఆ సదరు చలానను టెండరు ఫారమునకు జతచేసి పంపవలెను.

5. టెండరుదారులు ఆస్తి సర్టిఫికెట్టు, ఆదాయపు పన్ను బాకీ లేదు అను సర్టిఫికెట్టు టెండరు ఫారమునకు జతచేయవలెను.

6. టెండరుదారుని యొక్క నియామకము లేది మండి కంట్రాక్టు కాలము ఒక సంవత్సరము మాత్రమే.

7. అయోగ్యమైనవిగా టెండరుదారు ప్రభుత్వము ఇచ్చు మొత్తములో 5% సెక్యూరిటీ డిపాజిట్టు కట్ట వలెను.

టెండరు ఫారములు మరియు టెండరుకండిషను వివరములు క్రింద చూపబడిన అధికారిగారి కార్యాలయము నుండి 21—1—74 నుండి ఆఫీసు పనివేయు వేళలలో (అనగా సాయంత్రము, ఎదర ప్రభుత్వ సెలవులలో తప్ప) పొందవచ్చును.

డా॥ వి. రాజగోపాలరాజు,
మేనేజరు,
ప్రభుత్వ డైయిరీ, పి క్యాంపు, కర్నూలు.

ప్రకటన

భూ గర్భ జల పరిశోధకులు పాతాళగంగ కల ప్రదేశములనుకని పెట్టి, వాటిలోను, వ్యవసాయమునకు పనికివచ్చు జలధారలు చెప్పగలరు. కొత్త బావులు, గొట్టపు బావులు త్రవ్వుటకు ముందర వీరిని సంప్రదించండి. ఎస్.పి. ప్రేమచంద్ర రావు, బి.ఎస్.సి., వాటర్ డిస్కైనర్, c/o కల్కి ప్రింటింగ్ ప్రెస్, 3-6-476, హిమాయత్ నగర్, హైదరాబాదు—29. ఫోన్: 61322.

కొత్త నటులు కావలెను

పూర్తి అవుట్‌డోర్‌లో ఫిబ్రవరి నెలలో ప్రారంభిస్తున్న తెలుగు కైం చిత్రములో 20—24 మధ్య వయస్సు గల ముగ్గురు హీరో నటులు 22—28 మధ్య వయస్సు గల ముగ్గురు విలన్స్ కావలెను. పై అర్హతలు గలవారు మాతో సహకరించి, నటించగల వారు తమఫోటోలతో 30 పైస్టాంపులు జతచేసి ఫిబ్రవరి లోగా క్రింది అడ్రసుకు పంపవలెను.

S. ENTERPRISES,
P.B.No.418, VIJAYAWADA-2

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

డైరెక్టర్ ఆఫ్ సోషియల్ వెల్‌ఫేర్,
(ఆంధ్రప్రదేశ్) హైదరాబాద్.

నోటిఫికేషన్

భారత ప్రభుత్వము మరియు రాష్ట్ర ప్రభుత్వము వారి పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్పులు— 1973—74 నుండి అదికారములు వితేంద్రీకరణము చేయుట.

1973—74 విద్యా సంవత్సరము నుండి, తమ తమ జిల్లాలలో, ఆర్ట్సులైన సైన్సుల్లో కలిసి విద్యార్థులకు అందరికి పోస్టు—మెట్రిక్ గవర్నమెంటు ఆఫ్ ఇండియా స్కాలర్‌షిప్పులున్ను, పట్టణాలలో నివసుకబడిన తరగతులకు, హరిజన క్రిస్టియనులకు, మరియు ఆర్థికముగా వెనుకబడిన తరగతుల వారికి స్టేట్ పోస్టు — మెట్రిక్ స్కాలర్ షిప్పులు (నివావపు స్కాలర్‌షిప్పులు మరియు నివాసము లేని స్కాలర్‌షిప్పులు) మంజూరు చేయుటకు కలెక్టరులే అధికారము పొందియున్నారు.

ఈ జరుగుచున్న యేడాదికి మాత్రమే డైరెక్టర్ ఆఫ్ సోషియల్ వెల్‌ఫేర్, హైదరాబాదు వారు రీమ్యాయిబ్సు మరియు పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్పుల రీవాలిడేషను (భారత ప్రభుత్వమునకు మరియు రాష్ట్ర ప్రభుత్వమునకు రెంటికీ చేరినవి) అధికారం మంజూరు చేయుచుండెదరు.

రాష్ట్రము నెలవలి విద్య నభ్యసించుచున్న విద్యార్థులకు (భారత ప్రభుత్వము మరియు రాష్ట్ర ప్రభుత్వము రెంటికీ చేరినవి) అధికారం డైరెక్టర్ ఆఫ్ సోషియల్ వెల్‌ఫేర్ మంజూరు చేయుచుండెదరు.

కే. పురుషోత్తం నాయుడు
డైరెక్టర్ ఆఫ్ సోషియల్ వెల్‌ఫేర్.

బాలాజీ భవన్
తిరుపతికి
విచ్చేయండి
ఫోన్ నెం: 2304
మాంసాహార
శాఖాహార
భోజన సదుపాయం గలదు.
సమావేశములకు మరియు వివాహములకు తగిన హాల్సు అభించును.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

టెండరు నోటీసు

చిత్తూరు గ్రేడు టు — సబ్‌జైలు — 1974—75 సంవత్సరమునకు గ్రేడు టు—సబ్ జైలు పై దీలకు కావలసిన ఆహార వస్తువుల సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు 1—2—1974 తేదీ ఉదయం 11—00 గంటల వరకు గ్రేడు టు—సబ్ జైలు సూపరింటెండెంటు తీసుకొనెదరు. ఇతర వివరములు ఆఫీసు పనివేయు కాలములో తెలుసుకొన వచ్చును. ప్రతి టెండరుదారు రూ. 600 — లు గవర్నమెంటు ఖజానాలో కట్టి రసీదు పొంది, ఆ రసీదును టెండరుతో జతపరచ వలయును. టెండరు ఫారము కావలసిన వారు గవర్నమెంటు ఖజానాలో రూ. 1.03 (అక్షరాలా ఒక రూపాయి మూడు పైసలు) కట్టి చలానా పై ఆఫీసు పనివేయు కాలములో చూపి టెండరు ఫారములు పొందవచ్చును. పై పేర్కొనబడిన నిబంధనలు లోపల పేరని టెండరు నిరాకరించబడును.

సూపరింటెండెంటు,
సబ్‌జైలు — గ్రేడు టు, చిత్తూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఫారెస్టు డిపార్టుమెంటు

ప్రొద్దుటూరు డివిజన్

వేలము నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా ప్రొద్దుటూరు ఫారెస్టు డివిజనులోని 1974—75 వ సంవత్సరపు వంటచెరుకు కూపులు, తాటిమానులు, తంగేడు, తెల్ల చెక్క యూనిట్లు 8—2—1974 వ తేది ఉదయం 11 గంటలకు ప్రొద్దుటూరు డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు లేక వారిచే నియమింపబడిన వారి ఎదుట బహిరంగముగా వేలము వేయబడునని తెలియజేయడమైనది.

ఇతర వివరములకు ప్రొద్దుటూరు డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసు తోగాని లేక బద్వేల్, పరుమామిళ్ల, నందిపెంట, ప్రొద్దుటూరు, ముద్దనూరు ఫారెస్టు రేంజాఫీసర్లతో గాని సంప్రదించవలసినదిగా కోరడమైనది.

(సం) T. A. గోపాలకృష్ణ
[illegible]

వి. కె. ఆర్. వి. రావు, సరీన్, నిరేన్‌డేలకు పద్మవిభూషణ్, బి.ఎన్. రెడ్డికి పద్మభూషణ్

న్యూఢిల్లీ, జనవరి 27 : ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త, కేంద్ర మాజీమంత్రి డాక్టర్ వి.కె.ఆర్. వి. రావు భారత అటార్నీ జనరల్ శ్రీ నిరేన్‌డే, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ మాజీ సలహాదారుడు శ్రీ హెచ్. వై. సరీన్, ప్రముఖ చిత్రకారుడు శ్రీ వినోదబిహారీ ముఖర్జీలకు పద్మవిభూషణ్ బిరుదులను రాష్ట్రపతి ప్రదానం చేశారు.

రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి నల్గురికి పద్మవిభూషణ్ బిరుదులను, 21 మందికి పద్మభూషణ్ బిరుదులను, 59 మందికి పద్మశ్రీ బిరుదులను యిచ్చారు. ఈ బిరుదుల గ్రహీతలలో వివిధ రంగాలలో నిష్ణాతులయినట్టివారు.

పద్మభూషణ్ బిరుదు పొందిన వారిలో ప్రముఖ రచయిత, నిర్మాత శ్రీ బి. నరసింహారెడ్డి (బి.ఎన్. రెడ్డి) ఉన్నారు. బెంగాలీ చలనచిత్ర నిర్మాత శ్రీ దిలీప్‌గంగూలీ, ప్రముఖ పత్రికా రచయిత శ్రీ కుష్వంత్‌సింగ్, కన్నడ రచయిత డాక్టర్ డి. వి. గుండప్ప, అండమాన్ దీవుల బిషప్‌జాన్ రిచర్డ్‌సన్, ప్రముఖ హృద్రోగ నిపుణుడు డాక్టర్ ఆర్. కె. కపూర్, ప్రముఖ సంగీత విద్వాంసురాలు శ్రీమతి మొగుబాయ్ కుర్దీకర్ పద్మభూషణ్ బిరుదు గ్రహీతలలో ఉన్నారు. ఆకాశవాణి కర్ణాటక సంగీత విభాగంతో అధిపతి శ్రీ ఈమని శంకరశాస్త్రి, నాదస్వర విద్వాన్ శ్రీ తిరువిజయమల్లై సుబ్రహ్మణ్యపిళ్లై పద్మశ్రీతోనూ కెప్టెనెంట్ కమాండర్ జోగిందర్‌సింగ్ పత్రికా రచయితలు ఎ. జి. నూరాని, శ్రీ ఇనాయత్‌అలీ సహా 59 మందికి పద్మశ్రీ బిరుదులు లభించాయి.

హైదరాబాద్‌లోని భూభవుతికి పరిశోధనా సంస్థ డైరెక్టర్ డాక్టర్ హరినారాయణ, ప్రముఖ సంఘసేవిక శ్రీమతి మేనుమాబేగం (సికింద్రాబాద్) సినితార శ్రీమతి నూతన్ బహల్ (బొంబాయి) బెంగుళూరులోని జాతీయ విమాన పరిశోధనా సంస్థ డైరెక్టర్ డాక్టర్ వల్లూరి సీతారామరావులు కూడా పద్మశ్రీ బిరుదు పొందినవారిలో ఉన్నారు.

ఆంధ్ర బ్యాంకు మాజీ చైర్మన్ శ్రీ కల్లూరి గోపాలరావు ప్రముఖ ఉర్దూ కవి కయ్యూమ్ అజీమ్, హైదరాబాదులోని రాడార్ టెక్నీషియన్ శ్రీ కూరం చక్రవర్తి, కన్నన్, ప్రముఖ సంఘ సేవకురాలు శ్రీమతి జోతి వెంకటాచలం (మద్రాసు) మద్రాసు వైద్యకళాశాల ఆచార్యుడు డాక్టర్ కడియాల రామచంద్ర పద్మశ్రీ అవార్డు పొందిన ప్రముఖులలో ఉన్నారు.

చమురు సంక్షోభంపై టిటో, శ్రీమతి గాంధి చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 25 : చమురు సంక్షోభంవల్ల బడుగు దేశాలకు, విజంధరాజ్యాలకు దెబ్బతగులుతున్నదని ఈసమస్య పరిష్కరించుకొనడానికి ప్రథమ చర్యగా నిజంధరాజ్యాల మహాసభ సంస్థను సద్వినియోగంపరచడం అవసరమని భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, యుగోస్లావియా అధ్యక్షుడు టిటోతో అంగీకరించారు.

శ్రీమతి గాంధి, టిటోలు మొన్నఇక్కడ రెండున్నర గంటలపాటు సంభాషణలు జరిపారు.

ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితిలో, సత్రిమాపియా సమస్య వల్ల ఎలా వ్యవహరించాలో ఆలోచించారు. కొన్ని నిర్ణయాలు తీసుకునే బాధ్యతను నిజంధరాజ్యాల సంస్థకు అప్పగించాలని ఇద్దరు నాయకులు అభిప్రాయపడ్డారు.

ఆంధ్రోద్యమంలో మృతుల సంఖ్యపై దర్యాప్తు: శాసన మండలిలో సభ్యుల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 27 : ఆరు సూత్రాల పథకంపై ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో మొన్న అసంపూర్తిగా చర్చ జరిగింది. ఈ సందర్భంలో ఈ పథకానికి సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లును కూడా సభ పరిశీలనకు తీసుకున్నది.

ఈ రెండింటిపై సభలో శ్రీ జూపూడి యజ్ఞనారాయణ (జనసంఘం) చర్చ ప్రారంభిస్తూ ఆంధ్రప్రాంతంలో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో 500 మంది వ్యక్తులు చనిపోయారని అన్నారు. ఇది సరికాదని ముఖ్యమంత్రి సవాళ్ళు చేయడం తప్పులెక్కలు చెప్పడం న్యాయంకాదని ఆయన అన్నారు.

దానిపై ముఖ్యమంత్రికి జనసంఘం సభ్యులకు మధ్య, శ్రీ యజ్ఞనారాయణకు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పై. వి. కృష్ణారావుకు మధ్య కొంతసేపు సభలో ఘర్షణ జరిగింది.

69 మందికి మించి ఆంధ్ర ఉద్యమంలో ఒక్కరు ఎక్కువగా చనిపోయున్నా ప్రతిపక్షాలవారు వాదాన్ని తాను అంగీకరించడానికి సిద్ధంగా వున్నానని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు అన్నారు. అనవసరంగా తప్పు ప్రచారం చేయడం తగదని ఆయనచెప్పారు.

శ్రీ డి. ఎస్. పి. రెడ్డి (జనసంఘం) జోక్యం చేసుకుని ముఖ్యమంత్రి ఈ విషయాన్ని చాలా చులకనగా తీసుకుంటున్నారని, 69 మంది కంటే ఎక్కువ మంది చనిపోయినట్లు ఇప్పుడు తాము ఎత్తిచూపు చేయగలమని కాబట్టి ముఖ్యమంత్రి తామే న్యాయ విచారణ జరిపించి తెలుసుకోవచ్చునని అగ్రహోదేశంతో అన్నారు.

ప్రభుత్వం చెప్పిన లెక్కకంటే ఎక్కువ మంది చనిపోయినంటే వారి వివరాలతమకు అందిస్తేతప్పక న్యాయ విచారణ జరిపిస్తామని తాము సవాలు చేస్తున్నామని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు అన్నారు.

శ్రీ పై. వి. కృష్ణారావు జోక్యం చేసుకుని జనసంఘ సభ్యులు కొంతమందిని తమపిల్లలు ఉద్యమంలో చనిపోయినట్లుగా ప్రభుత్వానికి తప్పుడు సమాచారం అందజేసేటట్లుగా ప్రేరేపిస్తున్నారని ఆరోపించారు.

ఈ ఘర్షణ జరుగుతుండగా సభాధ్యక్షుడు శ్రీ తోటరామస్వామి కలుగజేసుకుని సభ్యులు ఉద్రేకాలు, వాగ్వివాదాలు తగ్గించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

గుంటూరు జిల్లా 54 వేల టన్నుల బియ్యం సేకరణ

గుంటూరు, జనవరి 25 : జిల్లా కలెక్టరు శ్రీ కె. చంద్రయ్య ఇప్పటివరకు జిల్లాలో 54 వేల టన్నుల బియ్యం సేకరణ జరిగినదని జిల్లాకు కేటాయించిన లక్ష్య టన్నులు త్వరలో సేకరించగలమని చెప్పారు.

భూమిశిస్తు వసూళ్ళు రుణములు తాలూకు బకాయిలు రు. 92 లక్షలు వసూలు చేశామని, మార్చి ఆఖరికి బకాయిలన్నిటినీ పూర్తిగా వసూలుచేయగలమని కూడా జిల్లా కలెక్టరు తెలియజేశారు.

ఆంధ్రరత్న సంచింగ్ కాలువలు రు. 3 లక్షల 50 వేలకు బాగు చేయబడునని పోర్స్ వద్ద 60 నుంచి 110 కి సెంచబడునని, పాతూరు గ్రామంలో తెలియజేశారు. దానివలన చివరన భూములకు నీటి సరఫరా సులభమవుతుంది. పాతూరు గ్రామంలోని రైతులు తమ కష్టనిష్ఠూరాలను జిల్లా కలెక్టరుకు తెలియజేశారు. కలెక్టరు వెంట రెవిన్యూ అదికారి శ్రీ ఎస్. బాబాజీ సింగ్, ప్రజా సంబంధాల అధికారి శ్రీ ఎస్. గోపాలకృష్ణమూర్తి తదితర అధికారులు వున్నారు. (స్వ.వి.)

గుజరాత్‌కు ఆంధ్ర బియ్యం

హైదరాబాద్, జనవరి 27 : గుజరాత్‌కు పదివేల టన్నుల బియ్యం, పశ్చిమబెంగాల్‌కు వెయ్యిటన్నుల మొక్కజొన్న పంపడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మొన్న శుక్రవారం నిర్ణయించింది.

పట్టణాభివృద్ధి సంస్థల ఏర్పాటుకి బిల్లు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 27 : హైదరాబాద్ సికిందరాబాద్ జంట నగరాల ప్రాంతం, రాష్ట్రంలో త్వరితగతిని పెరుగుతున్న యితర పట్టణ ప్రాంతాలకు క్రమ పద్ధతిలో అభివృద్ధి చెందేటట్లు చేసేందుకు ఉద్దేశించిన ఒక బిల్లుని మొన్నరాష్ట్ర అసెంబ్లీలో మున్సిపల్ పరిపాలనశాఖామంత్రి శ్రీ పల్లా సుబ్బారాయుడు ప్రవేశపెట్టారు.

ఆ విధంగా అభివృద్ధి చేయటానికి ఉద్దేశించిన పట్టణ ప్రాంతానికి ఒక్కొక్కదానికి పట్టణాభివృద్ధి సంస్థ— అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు చేయుటకు ఆ అధికారాలు నాటికి బృహత్ ప్రణాళికలు మాస్టర్‌ప్లాన్స్ రచించుటకు యీ బిల్లులో ఏర్పాటు పొందుపరచబడింది.

ప్రారంభంలో అటువంటి పట్టణాభివృద్ధి సంస్థని, హైదరాబాద్ తదితర ప్రాంతాలకి (నగరపాలక సంస్థ నిర్వహణాంతర్గత ప్రాంతాలకి) నెలకొల్పడం జరుగుతుంది. ఆ తర్వాత అటువంటి పట్టణాభివృద్ధి సంస్థలను విశాఖపట్నం, విజయవాడ, నరంగట్టు పట్టణాలకి ఏర్పాటు చేయటం జరుగుతుంది.

ఈ సంస్థలకి యితర స్థానిక సంస్థలకి ఉండే ప్రత్యేక ప్రతిపత్తి ఉంటుంది. కర్తవ్య నిర్వహణకై జీవితభీమా సంస్థ తదితర ఆర్థిక సహాయ సంస్థలనుంచి అప్పులు చేసే అధికారం కూడా వీటికి ఉంటుంది. ఈ సంస్థ బృహత్ ప్రణాళికలు రూపొందిస్తాయి. భూమిని పలురకాల ప్రయోజనాలకి వినియోగించే విషయంలో యీ సంస్థకి అమలు చేయగల అధికారం ఉంటుంది. అభివృద్ధి కార్యక్రమాలు సాగించుటకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకి చెందిన వివిధ పథకాల కార్యక్రమాలని సమన్వయంచేసే క్రమబద్ధం చేయుటకు కూడా యీ పట్టణాభివృద్ధి సంస్థలకి అధికారం ఉంటుంది.

ఆవసరం అని భావించినప్పుడు యీ సంస్థని ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేస్తుంది.

ఈ సంస్థలు బహుళ్కొక్కటి దాదాపు 30 మంది కంటే మించకుండా సభ్యులుంటారు. ఉపాధ్యక్షుడు పూర్తి కాలపు అధికారిగా ఉంటారు. సంస్థ పథకం నుంచి ఉపాధ్యక్షుడికి జీతం చెల్లించబడుతుంది. రు 10 వేల రూపాయల అప్పులు [illegible] క్రమబద్ధీకరించబడుతుంది. ఈ అప్పులపాలి నేరం కొనసాగించబడే పట్టణంలో రోజుకి 500 రూపాయిల చొప్పున పెంచేందుకు కూడా అధికారం ఉంటుంది.

ఇజ్రేలీ సేనల తరలింపు

టెల్‌అవీవ్, జనవరి 27 : సూయజు పశ్చిమతీరం నుంచి ఇజ్రేలీ సేనల ఉపసంహరణ ప్రారంభమయింది. పైనికి దళాలను పైనిక సామగ్రిని సూయజు కాలువను దాటి సినాయ్ ఎడారి స్థావరాల వైపు తరలించడం జరుగుతోంది.

డాక్టరు కబుర్లు

కీళ్లనెప్పులు-2

గతవారం రుమాటిజం గురించి తెలుసుకున్నాము. ఈ వారంరుమటాయిడ్—ఆర్త్రైటిస్ గురించి తెలుసుకొందాము.

రుమటాయిడ్ ఆర్ త్రైటస్

రుమాటిజంలో పెద్ద కీళ్లు వాయటం జరిగితే, రుమటాయిడ్ ఆర్త్రైటిస్‌లో చిన్నకీళ్లు వాయటం జరుగుతుంది.

ఈ రోగానికి కూడా సరిగా కారణం తెలియదు. ఇది సాధారణంగా 25 సం. ల వయస్సు వచ్చాక వస్తుంది. కొన్ని కుటుంబాలలో వంశపారంపర్యంగా రాగల రోగాలలో ఇది కూడ ఒకటి.

చేతివేళ్లు, కాలివేళ్లు ముఖ్యంగా ఈ రోగం వల్ల బాధింపబడుతాయి. ఈ కీళ్లు దారపు 'కండె' ఆకారంలో వుంటాయి. వాడటం, ఏదైనా వస్తువును పట్టుకోవటం కష్టమవుతుంది. ఈ నెప్పులు నిద్రలేవగానే ఎక్కువగా వుంటాయి. ఈ రోగం ఎక్కువగా ఆడవారిలో కనబడుతుంది.

కొన్ని రోజుల పాటు ఉష్ణతలగా వుండి, మళ్లీ కొన్నాళ్లపాటు మామూలుగా వుండటం ఈ రోగ లక్షణం. ఇలా కొన్నేళ్ల తర్వాత రోగం వచ్చిన కీళ్లు బిగిసి పోవటం జరుగుతుంది.

రోగనివారణ

రోగ కారణం తేలక పోవటం వల్ల, వైద్యం తాత్కాలికంగా బాధ లను నివారించటానికే పరిమితం చెయ్యాల్సి వస్తున్నది.

ఈ రోగం ఉధృతంగా వున్నప్పుడు పూర్తి విశ్రాంతి అవసరం. వ్యాధి వున్న కీళ్లకు పత్తిడి తగలకుండా వెత్తని దిండ్లు మొదలయినవి ఉపయోగించటం వల్ల చాలామటుకు వుపశమనం కలుగుతుంది. బరువులు ఎత్తడం చెయ్యకూడదు. ఇలా విశ్రాంతిగా ఒక వారం వుంచటం అవసరం. ఈ సమయంలో కూడా వేళ్లని తరచూ మడుస్తూ వుండటం, వేడి నీళ్లతో కాపు పెట్టడం అవసరం.

ఆస్పిరిన్, ఫినైల్‌బ్యుటాజోన్, సెప్రిత్గ్రంటబాలికి ఉపయోగపడతాయి. 'కార్టిసోన్' మాత్రలు వైద్యుల పర్యవేక్షణక్రింద వాడటం వల్ల కీళ్ల వాపులు తొందరగా తగ్గుతాయి. అయితే ఈ మాత్రలు నిరంతరంగా వాడటం వల్ల శరీరంలో వాపులు ఏర్పడగల ప్రమాదము వున్నది.

'బ్రయోక్రిటిన్' మాత్రలు రోజుకి ఒకటి వంతున, దీర్ఘకాలము వాడవచ్చును.

ఈ రోగం బికి కీలుకి పరిమితం అయి వుంటే, కీలులోకి కార్టిసోన్ ఇంజక్షన్ (డెక్డాన్) చెయ్యటం మంచిది.

ఇవిగాకుండా, ఇనుపధాతువుగల మాత్రలు, బంగారం యొక్క లవణములు ఈ రోగ నివారణకు వైద్యులు ఉపయోగిస్తారు.

— డా. కె. వెంకటేశ్వరరావు.

సుందరకాండ

51 వ సర్గ

దేవాశ్చ దైత్యాశ్చ నిశాచరేంద్రా!
గంధర్వ విద్యాధర నాగయక్షాః
రాక్షస్య లోకత్రయనాయకస్య
స్థానం న శక్తాస్సమరేషు సర్వే 43

రాక్షసేంద్రా ఏవేవో అమానుష శక్తులు గల దేవదానవులూ, గరుడగంధర్వ విద్యాధర నాగజాతులూ.. అందరూ మందిగా వచ్చినా యుద్ధములో త్రిలోకైక నాయకుడైన రాముని ముందు నిలువలేరు.

(వారి సందరినీ తోడు తెచ్చుకొని ఎదిరించినా నీవు రాముని నెదిరించి నిలువలేవని భావం.)

బ్రహ్మో స్వయంభూ శ్చతు రాననో వా
రుద్రస్త్రినేత్ర స్త్రిపురాంతకో వా
ఇంద్రో మహేంద్ర మృగనాయకో వా
స్థానం నశక్తాయుధి రాఘవస్య 44

నీవలె మాటగా చెప్పువాడను నేను.

పరమేశ్వరుడు గంగవాడు, నృత్రుని వంటి ఆజయ్యులైన రక్షసులను చంపిన వజ్రపాణి, ముప్పైమూడు కోట్ల దేవతలకు ప్రభువుగా అయిన సురపతి, ముక్కంటి నుంటలతో, త్రిపురాంతకుడనే బిరుదు పొంది లోకాలను ప్రళయకాలములో లయము చేసే రుద్రుడున్నూ,

బ్రహ్మణ్ణి పుట్టించిన వాడూ, సర్వ శక్తులతో తనంత తాను పుట్టినవాడునూ లోక నియామకునికి మూర్తమైన చిన్నకీళ్లు వాయటం జరుగుతుంది.

ఈ రోగానికి కూడా సరిగా కారణం తెలియదు. ఇది సాధారణంగా 25 సం. ల వయస్సు వచ్చాక వస్తుంది. కొన్ని కుటుంబాలలో వంశపారంపర్యంగా రాగల రోగాలలో ఇది కూడ ఒకటి.

చేతివేళ్లు, కాలివేళ్లు ముఖ్యంగా ఈ రోగం వల్ల బాధింపబడుతాయి. ఈ కీళ్లు దారపు 'కండె' ఆకారంలో వుంటాయి. వాడటం, ఏదైనా వస్తువును పట్టుకోవటం కష్టమవుతుంది. ఈ నెప్పులు నిద్రలేవగానే ఎక్కువగా వుంటాయి. ఈ రోగం ఎక్కువగా ఆడవారిలో కనబడుతుంది.

కొన్ని రోజుల పాటు ఉష్ణతలగా వుండి, మళ్లీ కొన్నాళ్లపాటు మామూలుగా వుండటం ఈ రోగ లక్షణం. ఇలా కొన్నేళ్ల తర్వాత రోగం వచ్చిన కీళ్లు బిగిసి పోవటం జరుగుతుంది.

రోగనివారణ

రోగ కారణం తేలక పోవటం వల్ల, వైద్యం తాత్కాలికంగా బాధ లను నివారించటానికే పరిమితం చెయ్యాల్సి వస్తున్నది.

ఈ రోగం ఉధృతంగా వున్నప్పుడు పూర్తి విశ్రాంతి అవసరం. వ్యాధి వున్న కీళ్లకు పత్తిడి తగలకుండా వెత్తని దిండ్లు మొదలయినవి ఉపయోగించటం వల్ల చాలామటుకు వుపశమనం కలుగుతుంది. బరువులు ఎత్తడం చెయ్యకూడదు. ఇలా విశ్రాంతిగా ఒక వారం వుంచటం అవసరం. ఈ సమయంలో కూడా వేళ్లని తరచూ మడుస్తూ వుండటం, వేడి నీళ్లతో కాపు పెట్టడం అవసరం.

ఆస్పిరిన్, ఫినైల్‌బ్యుటాజోన్, సెప్రిత్గ్రంటబాలికి ఉపయోగపడతాయి. 'కార్టిసోన్' మాత్రలు వైద్యుల పర్యవేక్షణక్రింద వాడటం వల్ల కీళ్ల వాపులు తొందరగా తగ్గుతాయి. అయితే ఈ మాత్రలు నిరంతరంగా వాడటం వల్ల శరీరంలో వాపులు ఏర్పడగల ప్రమాదము వున్నది.

'బ్రయోక్రిటిన్' మాత్రలు రోజుకి ఒకటి వంతున, దీర్ఘకాలము వాడవచ్చును.

ఈ రోగం బికి కీలుకి పరిమితం అయి వుంటే, కీలులోకి కార్టిసోన్ ఇంజక్షన్ (డెక్డాన్) చెయ్యటం మంచిది.

ఇవిగాకుండా, ఇనుపధాతువుగల మాత్రలు, బంగారం యొక్క లవణములు ఈ రోగ నివారణకు వైద్యులు ఉపయోగిస్తారు.

— డా. కె. వెంకటేశ్వరరావు.

చిత్రవిచిత్రం

మదరాసులో సీతారామరాజు

గత నెల రోజులుగా మద్రాసులో మకాం పెట్టిన అల్లూరి సీతారామరాజు జనవరి 15 రోజుల్లో బకటిన నుదరాసు వచ్చారు. ఆయన రాదవమే లరువాయి. ఏలికంక పెహాతావీధి లోని ఆయన యింటిని నిర్మాతలు చుట్టుముట్టి, తమ చిత్రాలకు కాల్‌షీట్లు అడగడాన్నే

దాచెపల్లివద్ద పాలవ్యాను ప్రమాదం: ముగ్గురి మృతి

హైదరాబాద్, జనవరి 27 : నిజామాబాద్ జిల్లా దాచెపల్లి వద్ద జరిగిన పాలవ్యాను ప్రమాదంలో పాల వ్యాను డ్రయివరు ఖాదర్‌అలీ, మరి యిద్దరు, అక్కడికక్కడే మరణించారు.

6 వేల లీటర్ల పాలు తీసుకుని టాంకరుతో వ్యాను శనివారం సాయంత్రం హైదరాబాద్ వస్తున్నది. ఎదురుగా వస్తున్న లారీ వ్యానును ఢీకొన్నదట. టాంకరు దెబ్బతిన్నది. పాలు కారిపోయాయి. క్లీనరు, టాంకు సూపర్వైజరుకు గాయాలు కాగా, నిజామాబాద్ ఆసుపత్రిలో చేర్చారు. లారీ డ్రయివరును అరెస్టు చేశారు.

పాల కమిషనర్ డా. సూర్యప్రకాశరావు, జనరల్ మేనేజరు డా. పూర చంద్రరావు, అసిస్టెంట్ పాల కమిషనరు డా. సంజీవ రెడ్డి ప్రమాదస్థలిని సందర్శించారు.

చల్లపల్లి చక్కెర ఫ్యాక్టరీ బకాయిల వసూలుకు తీవ్ర చర్యలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 27 : చల్లపల్లి చక్కెర ఫ్యాక్టరీ యాజమాన్యం రైతులకు చెల్లించాల్సిన బకాయిలు 40 లక్షల రూపాయిలు రాబట్టడానికి గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబారెడ్డి శాసన సభలో ప్రకటించారు.

శ్రీ ఎం. నారాయణరెడ్డి అడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు ఉపముఖ్యమంత్రి సమాధానమిస్తూ 1961 ఆంధ్రప్రదేశ్ చెరకు సరఫరా కొనుగోలు చట్టం ప్రకారం చక్కెర కర్మాగారాలవారు చెరకు కొనుగోలు చేసిన 14 రోజులలో రైతులకు సొమ్ముచెల్లించవలసి వుంది అన్నారు.

శ్రీ వి. శ్రీకృష్ణ, శ్రీ వంక సత్యనారాయణ మాట్లాడుతూ, చల్లపల్లి కర్మాగారంవారు రెండేళ్ళనుండి రైతులకు బకాయి పడిఉన్నందున తీవ్ర చర్యలు తీసుకోవాలన్నారు.

శ్రీ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఈ సందర్భంగా ప్రభుత్వం చక్కెర కర్మాగారాల రైతుల త్రైపాక్షిక సమావేశం ఏర్పాటు చేయాలని రైతులకు గిట్టుబాటు ధర చెల్లించాలని ఆయన సూచించారు.

చెరకుధర నిర్ణయించే అధికారం కేంద్ర ప్రభుత్వానిదని అయితే బకాయిల చెల్లింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా వ్యవహరించగలదని ఉపముఖ్యమంత్రి హామీ యిచ్చారు. చల్లపల్లి కర్మాగారం విషయంలో కలెక్టరుకు ఆదేశ మివ్వబడినవన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు కల్పించుకుని త్రైపాక్షిక సమావేశం ఏర్పాటు చేసి చెరకు రైతులకు కర్మాగారాలు చెల్లించాల్సిన బకాయిలు మొదలైన సమస్యలు చర్చించాలనే విషయం ఆలోచనలో ఉన్నదన్నారు.

విద్యుత్ కోతవల్ల వ్యవసాయానికి దెబ్బ ఉండదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 27: శాసన సభలో శ్రీ సి. వి. కె. రావు (ఇం) అడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు విద్యుచ్ఛక్తి శాఖమంత్రి శ్రీ జి. రాజారాం సమాధానమిస్తూ విద్యుచ్ఛక్తి వినియోగంపై ప్రభుత్వం పది శాతం మాత్రమే కోత విధించిందని, అయితే ఈ కోతవల్ల కీలక పరిశ్రమలకు వ్యవసాయరంగానికి ఎలాంటి దెబ్బ తగులబోదని జెప్పారు. బలిమెలవిద్యుత్ ప్రాజెక్టు రెండవ దశ కూడా త్వరలో ప్రారంభం అవుతుందనిదీనివల్లవిద్యుత్ సప్లయి మరికొంత పెరుగు పడగలదని ఆయన తెలిపారు. రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి సప్లయి సందర్భంలో కలిగిన నష్టం ((ట్రాన్స్‌మిషన్‌లో నష్టం) 28 శాతం దాకా ఉన్నదని దీనిని తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నామని కూడా మంత్రి చెప్పారు.

మన రాష్ట్రం పారిశ్రామికంగా చాలా వెనుకబడినదని ఈ విద్యుత్ కోత వల్ల మనకు మరింత నష్టం కలుగుతుందని శ్రీ సి. వి. కె. రావు అన్నారు. గ్రామీణ ప్రాంతంలోని వ్యవసాయదార్లు ఈ జద్యుత్ కోత వల్లని ఎక్కువ నష్ట పోతున్నారని శ్రీ వంకాసత్యనారాయణ(సి. పి. ఐ.) పేర్కొనగా వ్యవసాయదార్లకు విద్యుత్ సప్లయిలో ఎలాంటి కోత విధించలేదని అంటే సాయంత్రం 6 నుంచి 10 గంటలవరకు మాత్రం విద్యుచ్ఛక్తి వాడవద్దని సూచించడం జరిగిందని మంత్రి చెప్పారు.

బస్సు ప్రమాదంలో 25 మంది మృతి

దాకా, జనవరి 27 : ఇక్కడకు సుమారు 160 కిలోమీటర్ల దూరంలో గాలోకొండ సమీపాన మొన్న 35 మంది ప్రయాణికులతో వెడుతున్న ఒక బస్సు రోడ్డు ప్రక్కన ఉన్న ఒక లోయలో పడి, తగలబడిపోయిన కారణంగా కనీసం 25 మంది మరణించారు.

ఈ ప్రమాదంలో బ్రతికిన వారిలో బస్సు డ్రయివరు ఒకడనీ, కాని అతని ఆచూకీ తెలియడం లేదనీ అధికారులు చెప్పారు.

మృతుల దేహాలు గుర్తు పట్టడానికి వీలు లేనంతగా వారిపోయాయి.

రెండు కమ్యూనిస్టు పార్టీల ఐక్యత అసాధ్యం: భూపేష్‌గుప్తా వ్యాఖ్య

క్విలన్, జనవరి 27 : రెండు కమ్యూనిస్టు పార్టీల మధ్య అద్యతన భవిష్యత్తులో సమైక్యత అసాధ్యమని పార్లమెంటు సభ్యుడు, సి. పి. ఐ. నాయకుడు అయిన శ్రీ భూపేష్‌గుప్తా నిన్న ఇక్కడ స్పష్టం చేశారు.

సి. పి. ఐ., సి. పి. ఐ. (ఎం.)ల మధ్య మవులికమైన సిద్ధాంత విభేదాలు కలవనీ, అవి సమైక్యం కాగలవని ఆశించడం అసాధ్యమనీ, అయినప్పటికీ కొన్ని రాష్ట్రాలలో కొన్ని సమస్యలపై రెండు పార్టీలు ఉమ్మడిగా పోరాడుతున్నాయని కూడా ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

ఇందిరాగాంధి ప్రభుత్వానికి ఇస్తున్న మద్దతు దృష్ట్యా కేంద్రప్రభుత్వంతో సి. పి. ఐ. పాల్గొనే అవకాశం ఉన్నదా ? అని ప్రశ్నించగా, తనకు తెలిసినంత వరకు కాంగ్రెసుపార్టీగాని, సి. పి. ఐ. గాని ఇంత వరకు అట్టి ఆలోచన చేయలేదు లేదన్నారు.

ఇందిరాగాంధి ప్రభుత్వం వామపక్షాలవైపు మరింతగా మొగ్గు చూపేటట్లు చేయడమే ప్రస్తుతం సి. పి. ఐ. వైఖరి అని శ్రీ గుప్తా వివరించారు.

యు పి అసెంబ్లీ ఎన్నికలకు 5154 నామినేషనులు

లక్నో, జనవరి 27: ఉత్తరప్రదేశ్ శాసన సభ ఎన్నికలలో పోటీకి 425 సీట్లకు మొత్తం 5154 నామినేషనులు అందాయి అయినాయి. ఇంతవరకు రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో ఇంత హెచ్చుగా నామినేషనులు దాఖలు కాలేదు. 1962 లో 3418, 1967 లో 3714, 1969 లో 3523 నామినేషనులుమాత్రమే అందాయి అయినాయి.

ఇప్పుడు దాఖలు అయిన నామినేషనులలో అధికార అభ్యర్థులు— వారి డమ్మీలతో సహా సంస్థా కాంగ్రెస్ 488, జనసంఘ 556, బి. కె. డి. 551, స్వతంత్రపార్టీ 250, సోషలిస్టు పార్టీ 274, సి. పి. ఎం. 44, సి. పి. ఐ. 48, ఇతర పార్టీలు 648, ఇండిపెండెంట్‌లు 1742 నామినేషనులు దాఖలు చేశారు.

అయిదు జిల్లాలు 48 సీట్లు గల ఆగ్రా బాదు డివిజన్‌లో హెచ్చు నామినేషనులు 752 దాఖలు అయినాయి. ఆలాగే మీరట్ డివిజన్‌లో 649 నామినేషనులు పడ్డాయి.

ఆగాఖాన్ భవనానికి ట్రస్టు ఏర్పాటు ప్రతిపాదన

పూనా, జనవరి 27: మహాత్మాగాంధ్యి చరిత్రాత్మకమయిన క్విట్ ఇండియా ఉద్యమం సందర్భంలో నిర్బంధంలో ఉంచబడిన, యిక్కడి ఆగాఖాన్ భవనం స్వతంత్ర ప్రతిపత్తి గల ఒక ట్రస్టు నిర్వహణ క్రిందికి మార్చాలనే ప్రతిపాదన చేయబడింది. ఈ ట్రస్టులో కేంద్రప్రభుత్వానికీ, మహారాష్ట్రప్రభుత్వానికీ, గాంధి స్మారక నిధికీ ప్రాతినిధ్యం కల్పించబడుతుంది.

ఈ నిర్ణయంలో జనవరి 29న తాము బొంబాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్‌తో చర్చలు జరుపగలమని గాంధి స్మారక నిధి చెయిర్మెన్ శ్రీ శ్రీమన్ నారాయన్ నిన్న పి. టి. ఐ. విలేఖరికి తెలియజేశారు.

——o:o——

నాగాలాండ్ ఉద్యోగుల వేతనాల పెంపుదల

కొహిమా, జనవరి 27: నాగాలాండ్ ప్రభుత్వం తన 30 వేల మంది ఉద్యోగులకు రిపబ్లిక్ దినం బహుమతిగా నెలసరి వేతనాలను రు. 20 నుంచి రు. 50 వరకు పెంచుతూ ప్రకటన చేసింది. ఈ తాత్కాలిక సహాయ వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి కాగల ఖర్చు నెలకు ఏడు లక్షల రూపాయలు.

ఐక్యరాజ్య సమితి, జనవరి 27: పారాసెల్ ద్వీపులను చైనా ఆక్రమించడంపై దక్షిణ వియత్నాం చేసిన ఫిర్యాదు ఐక్యరాజ్య సమితి అధ్యక్షుడు కొస్టారికా విదేశాంగమంత్రి గొంజాలో ఫాసియో నిరాకరించారు.

చిక్కడపల్లిలో నగరపాలక సంఘం మార్కెట్: ముఖ్యమంత్రిచే శంకుస్థాపన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 27 : ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు చిక్కడపల్లిలో 10 లక్షల రూపాయలతో, నగర పాలక సంఘం నిర్మిస్తున్న మార్కెట్‌కి శంకుస్థాపన చేస్తూ, రాజధానినగర వాసులకు ఇంకా అనేక సౌకర్యాలు నగరపాలక సంఘం అభివృద్ధి చేయవలసి ఉన్నది, అని హితవిచ్చారు. సమావేశానికి పురపాలకసంఘాల మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు అధ్యక్షత వహించారు.

అనేక సంఘాల తరపున ముఖ్యమంత్రికీ, మంత్రికీ పుష్పమాలలు సమర్పించారు. నగర పాలక సంఘ ప్రత్యేకాధికారి శ్రీ సుబ్రహ్మణ్యం చిక్కడపల్లిలో, యీ మార్కెట్ నిర్మించటం వల్ల ప్రజలకి మంచి సౌకర్యం కలుగగలదన్నారు. శాసనసభ్యుడు శ్రీ టి. అంజయ్య చిక్కడపల్లి ప్రజల అవసరాలను గూర్చి తెల్పుతూ, ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు హయాంలోనే ఆ ప్రాంత వాసులకు ఉండేటటువంటి లోటును తీరాలని సూచించారు. కేంద్ర ఉపమంత్రి శ్రీ జ. వెంకటస్వామి పేదలకి గృహ నిర్మాణ సౌకర్యాలు సత్వరం ఏర్పరచాలన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తమ ప్రసంగంలో రిపబ్లిక్ వార్షికోత్సవం దినాన మార్కెట్ నిర్మాణానికి అంకురార్పణ జరపటం సంతోషం అన్నారు. ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ప్రభుత్వం వచ్చిన పేదల ఆశలు చిగిర్చాయనీ, వాళ్లకి ఉండటానికి యిల్లు, తినడానికి తిండి, కట్టుకోడానికి బట్ట కలిగి వారి ఆశలు నిరాశలు కాకుండా చూడటం ప్రభుత్వ కర్తవ్యమనీ పార్టీ ధ్యేయాల మధ్య చెప్పారు. పట్టాభూములలో, తరతరాలుగా నివాసం ఏర్పరచుకున్న పేదల భూములని ప్రభుత్వమే సేకరించి ఆ భూకామందులకు పరిహారం యివ్వగలదనీ, ఆ ప్రకటన ఈ వేళే గెజెట్‌కి సంపబడిందనీ చెప్పారు. ఆరు మాసాలలో రాజధానిలో ఎటు చూచినా నిర్మాణ కార్యక్రమం ప్రజలకి కొట్టవచ్చినట్లు కనిపించాలని నగర పాలక సంఘ అధికారికి సూచించారు. వారికి సలహా యివ్వటానికి ఏర్పాటయిన ప్రజా ప్రతినిధుల సలహా సంఘం కూడా, ప్రజల పన్నులు చెల్లించి పనులు చేయించుకోవడంగా తోడ్పడాలని కోరారు. శంకుస్థాపనలు జరుపటం తమకి ఏమాత్రం గిట్టకపోయినా, ప్రజలకి యీ సౌకర్యం సత్వరం ఏర్పడాలనే దృష్టి తోనాము ఒప్పుకున్నామన్నారు. రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రజలకి శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రపంచస్థితిపై భారత్, శ్రీలంక యుగోస్లావ్ నాయకుల చర్చ

న్యూఢిల్లీ, జనవరి 27 : భారత్, యుగోస్లావియా, శ్రీలంక దేశాల నాయకులు శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ టిటో, శ్రీమతి సిరిమావో బండారనాయకే నిన్న రాత్రి శ్రీమతి ఇందిరాగాంధి తమ అధికార నివాసంలో ఏర్పాటుచేసిన విందులో కలుసుకుని యిష్టాగోష్ఠిగా మాట్లాడుకున్నారు.

ఈ సమావేశానికి ప్రత్యేక నాపాదించవలసిన అవసరం లేదని అధికార వర్గాల వారు పేర్కొన్నారు.

అయితే, ప్రస్తుత ప్రపంచ పరిస్థితి గురించి, ముఖ్యంగా ఇంధన సంక్షోభం గురించి వారు పరస్పరం తమ అభిప్రాయాలు తెలుపుకొని ఉండవచ్చు.

శ్రీమతి టిటో, శ్రీమతి బండారనాయకే కుమార్తె, కుమారుడు కూడా విందుకు హాజరయినారు.

ముగ్గురు నాయకులు చర్చించుకుని ఉండగల విషయాలు శ్రీమతి బండారనాయకే శ్రీ టిటో పర్యటన ముగిసిన తర్వాత వెలువడే సంయుక్త ప్రకటనల్లో వెల్లడికావచ్చు.

శ్రీమతి బండారనాయకే, శ్రీ టిటో జనవరి 29న యిక్కడ నుంచి వెళ్లిపోతారు. శ్రీమతి బండారనాయకే స్వదేశానికి వెడతారు. అధ్యక్షుడు టిటో బంగ్లాదేశ్ వెడతారు.

విబంధ దేశాల వచ్చే సమావేశం ఏర్పాటు ప్రతిపాదన గురించి కూడా ముగ్గురు నాయకులు చర్చించుకుని ఉండవచ్చు.

విబంధ దేశాల మహాసభ బ్యూరోను తొలుత పునరుజ్జీవింపజేసి విబంధ దేశాలు అనుసరించవలసిన పద్ధతిని నిర్ణయించే బాధ్యతను దానికి అప్పగించాలని శ్రీ టిటో శ్రీమతి గాంధి భావించినట్లు అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు.

నిన్న మధ్యాహ్నం అధ్యక్షుడు టిటో యిచ్చిన విందుకు శ్రీమతి బండారనాయకే హాజరయినారు. ఆర్జీన్స్‌లో విబంధ దేశాల శిఖరాగ్ర సభ జరిగిన తర్వాత ఉత్పన్నమైన వివిధ సమస్యలను గురించి యిందిరా సంకోభాన్ని ఎదుర్కొనడానికి విబంధ దేశాలు తగు విధంగా వ్యవహరించవలసిన అవసరాన్ని గురించి వారు చర్చించినట్లు తెలుస్తున్నది.

——:o:——

వేతనాల సవరణ బిల్లుపై శాసన సభలో విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతిని)

హైదరాబాద్, జనవరి 27 : రాష్ట్రంలోని ప్రాంతీయ మండలుల అధ్యక్ష పదవులకు మంత్రి హోదాను కూర్చిస్తూ మంత్రులు, శాసనసభాపతి, శాసనమండలి అధ్యక్షుడు, ఉప సభాపతి ఉపాధ్యక్షుడు, ప్రధానమంత్రి, శాసన మండలి సచేతక్‌కు వాహనభత్యం పెంచుతూ ఆంధ్రప్రదేశ్ వేతనాల చెల్లింపు అవసరాల తొలగింపు సవరణ బిల్లును శాసనసభమోన్న ఆమోదించింది.

శ్రీ సంగాసత్యనారాయణ(కం) రాష్ట్రంలో కార్మికవర్గం వేతనాలు ముందుగా పెంచి వారి ఆర్థికస్థితి మెరుగుపరుస్తూ తరువాత మంత్రుల వేతనాలు పెంచుకోవడం తగునని సూచించారు. శాసన సభ్యులకు కూడా అదనపు సౌకర్యాలు ముఖ్యంగా ఉచితంగా ప్రయాణించే ఏర్పాటు కలుగ చేయాలని ఆయన కోరారు.

శ్రీ పి. వి. కె. రావు(ఐ) శ్రీ ఎన్. వెంకటరత్నం(ఇం) ఆరుసూత్రాల పథకానికి ఉద్దేశించిన అభివృద్ధి మండలుల అధ్యక్షులహోదా పెంచడాన్ని ఆ పథకానికి శాసన సభ పరిశీలించిన తరువాత జరుగాలని వాదించారు. అప్పటి వరకు ఈ బిల్లు దత్తసంహరించుకోవాలన్నారు.

శ్రీ వెంగళరావు వ్యవహరిస్తున్న నిర్మొహమాటమైన తీరు తమలో కొన్ని కొత్త ఆశలు కలిగించినా, ఆయన కూడా వీలరకు పూర్వపు ముఖ్యమంత్రుల దారిలో నడవడం రాజకీయ నిరుద్యోగులకు ఉద్యోగాలు కలిపిస్తూ దొడ్డి దారి పద్ధతులు అనుసరించడం ప్రారంభిం, వారని ఈ బిల్లుపలన ద్యోతకం అవుతున్నదని శ్రీ పి. వి. కె. రావు విమర్శించారు.

మంత్రులు ప్రజలతో సంబంధాలు పెట్టుకోవాలంటే వేగంగా వారి సమస్యలు పరిష్కరిస్తూ ఉండాలంటే వాహన తదితర మైన తగిన సౌకర్యాలు వారికి అవసరమని శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి (ఎన్. డి. ఎన్) చెబుతూ బిల్లును సమర్థించారు.

అభివృద్ధి మండలులు బాగా పని చేయ

(మిగతా 6 వ కాలంలో)

దేశవ్యాపితంగా నిరాడంబరంగా రిపబ్లిక్ దినోత్సవ విన్యాసాలు, వేడుకలు

న్యూఢిల్లీ, జనవరి 27: ఉత్తరాన హిమపూరితమైన కాశ్మీర్ మొదలుకొని దక్షిణాదిని కొబ్బరి తోటలు, ఇతర వనాలు వృక్షాలతో రమణీయంగా ఉండే కేరళ వరకు నిన్న రిపబ్లిక్ దినోత్సవం కన్నుల విందుగా అయినా కొంత నిరాడంబరంగా జరుపబడింది. ఈ సంవత్సరం అధికార సంబంధమైన వేడుకలు కొంతమేరకు తగ్గించారు.

రాజధాని న్యూఢిల్లీలో సైనిక, పోలీసు దళాల కవాతు వందనాన్ని రాష్ట్రపతి స్వీకరించారు.

చమురు సంక్షోభం మూలాన, ఇంధనం ఆదా చేసేందుకు గగనతలంలో సైనికుల దళం కవాతును (ఫ్లయి పాస్ట్) రద్దు చేయటం జరిగింది.

ఈ సంవత్సరం రిపబ్లిక్ దినోత్సవాలలో "స్వాతంత్ర్యం నుంచి స్వావలంబనకు" అనే పేరిట, వివిధ రాష్ట్రాల తరపున చిత్రపటాలతో కూడిన శకటాలని నడిపించే వేడుకలో 21 రాష్ట్రాలు, మూడు కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు పాల్గొనాయి. రాజధానిలో రిపబ్లిక్ దినోత్సవాలలో కవాతు ప్రదర్శనని తిలకించిన విదేశీ ప్రముఖులలో యుగోస్లావియా అధ్యక్షులు శ్రీ టిటో, శ్రీమతి టిటో, శ్రీలంక ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే వున్నారు.

1971 పాక్‌తో యుద్ధంలో అమరవీరులకు అంజలి

కవాతు ప్రారంభం కావటానికి కొంచెం ముందుగా 1971 లో పాక్‌తో యుద్ధంలో వీరస్వర్గం అలంకరించిన అమరయోధులకు జాతి శ్రద్ధాంజలి ఘటించింది. ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి "ఇండియా గేట్‌వద్ద వున్న, "అమర జవాన్ జ్యోతి" వద్ద పుష్పగుచ్ఛాన్ని సమర్పించారు. త్రివిధ దళాలకి చెందిన సైనికులు, ఇండియా గేటుపై జ్యోతి వెలుగగానే, తమ ఆయుధాలని వెనుకకు త్రిప్పి పట్టుకొని అమర యోధులకి గౌరవం వెలపారు.

రాష్ట్రపతి ఒపగిన సత్కారానికి 6 వేల మంది అతిథులు హాజరు

నిన్న సాయంకాలం మొఘల్ ఉద్యానంలో (మొగల్ గార్డెన్స్) రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి చేసిన సత్కారానికి 6 వేల మంది సైనిక అతిథులు విచ్చేశారు. యుగోస్లావియా అధ్యక్షుడు శ్రీ టిటో ఆయన సతీమణి శ్రీమతి టిటో, శ్రీలంక ప్రధాని శ్రీమతి బండారనాయకే, ప్రధాని శ్రీమతి గాంధి, క్యాబినెట్ మంత్రులు, దౌత్య ప్రతినిధులు, యీ వచ్చిన వారిలో వున్నారు.

మహారాష్ట్రలో

పూనాలో, సుమారు రు. 20 లక్షల వ్యయంతో పూనే రాష్ట్రీయ తాలీమ్ సంఘ వారు న్యూ (కొత్త) మంగళవారపుపేట ప్రాంతంలో భారతీయ క్రీడలకు ప్రత్యేకంగా నిర్మించిన 20 వేల మందికి సీట్లు వుండేట్లుగా నిర్మించబడిన చత్రపతి శివాజీమహారాజ్ స్టేడియంకి లాంఛనయుతంగా ప్రారంభోత్సవం జరపబడటం, నిన్న మహారాష్ట్రలో రిపబ్లిక్ దినోత్సవంలో ఒక ముఖ్య విశేషం.

పూనాలోని ఆగాఖాన్ ప్రాసాదం స్థలంలో భారత్, అహింసాయుత స్వతంత్ర ఉద్యమం గురించి అధ్యయనం, పరిశోధనలకి గాను, ఒక రిసెర్చి సెంటరును పరిశోధనా కేంద్రం గ్రంథాలయాన్నీ, ఏర్పాటు చేసే ఆలోచనలు సాగుతున్నట్లు గాంధి స్మారక నిధి వారు నిన్న ప్రకటించారు.

పూనాలో మహాత్మాగాంధికి సంబంధం గల అన్ని స్థలాలనీ యాత్రికులు వచ్చి చూచుటకు ఆకర్షణ గల కేంద్రాలుగా అభివృద్ధిచేసే ఆలోచనలు కూడా, గాంధి స్మారక నిధికి వున్నట్లు నిధి చెయిర్మన్ శ్రీ శ్రీమన్నారాయణ విలేఖరులకి చెప్పారు.

ధరల పెరుగుదల సమస్యపై అహింసాయుతంగా వ్యవహరించటానికి వ్యతిరేకతని ప్రదర్శించుటకు కాంగ్రెసు పూనాలో యువకుల, కార్మికుల పూరేగింపును నిర్వహించింది.

బొంబాయిలో జరిగిన ప్రధానమైన సభలో గవర్నరు ఆలీయావర్ జంగ్, జాతీయ పతాక ఆవిష్కరించారు.

పుదుచ్చేరిలో లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ ఎం. చడీలాల్ జాతీయ పతాక ఆవిష్కరించి పోలీసు, అగ్నిమాపక దళం, ఎన్. సి. సి. స్కూలు విద్యార్థులు సమర్పించిన కవాతు వందనం స్వీకరించారు.

బెంగుళూరులో

బ్రిగేడ్‌లో అన్ని రకాల హింసాత్మక పద్ధతులనీ ప్రతిఘటించుటకు సుదృఢంగా సమైక్యంగా వ్యవహరించవలసిందిగా కర్నాటక గవర్నరు శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా ప్రజలకి నిన్న రిపబ్లిక్ దినోత్సవం కవాతు సందర్భంగా బెంగుళూరులోని బ్రిగేడ్ మైదానంలో మాట్లాడుతూ ఉద్బోధించారు. శ్రీ సుఖాడియా కన్నడంలో మాట్లాడారు.

గాంధీనగర్‌లో

అల్లర్లకు, కర్ఫ్యూలానికి యిటీవల గురి అయిన గుజరాత్ రాష్ట్రంలో రిపబ్లిక్ దినోత్సవం నిరాడంబరంగా సంక్షిప్తంగా, ఎట్టి ప్రసంగాలు లేకుండా జరిగింది. గవర్నరు శ్రీ కె. కె. విశ్వనాథన్ కవాతు వందనం స్వీకరించారు. పోలీసు పతకాలను గవర్నరు బహూకరించారు.

రిపబ్లిక్ ఉత్సవాలు ప్రశాంతంగా, అహ్మదాబాద్‌కి దూరంగా జరుపబడినవి. అరగంట సేపటిలో, రిపబ్లిక్ ఉత్సవం ముగిసింది వెంటనే గవర్నరు అహ్మదాబాద్ వెళ్లారు.

అస్సాం మంత్రి రాజీనామా

గౌహతి, జనవరి 27: శ్రీ మొహి తోష్ పుర కాయస్థ, అస్సాం మంత్రివర్గంలో శాఖ లేని మంత్రి తన పదవికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను ప్రెసిడెంట్ గవర్నరు ఆమోదించారు.

(3 వ కాలం తరువాయి)

దానికి వాటికి తగిన నిధులు కల్పించాలని శ్రీ రజాబ్‌అలీ (కాం) అన్నారు.

శాసన సభ్యుల వేతనాల పెంపుదల తదితర సౌకర్యాలు కూడా ప్రభుత్వం ఉదార దృష్టితో పరిశీలించాలని శ్రీ కె. రంగదాసు (సి. ఎస్) కోరారు.

శ్రీయుతులు పి. వి. రమణ (కాం) కె. రామచంద్రరావు (ఇం(కాజారామనాథం(కాం) సి. హెచ్. పరశురామనాయుడు ఎ. పి.పి.డి. దామోదరరావు (ఎన్. డి. ఎస్) శ్రీమతి జె. ఈశ్వరీభాయ్(రిపబ్లికన్) డి. వెంకటేశం(ఇం) వి. పాలవెల్లి(కాం) కూడా చర్చలో పాల్గొన్నారు.

శాసన సభ్యులకు అవసరపు సౌకర్యాలు త్వరలోనే కలుగ చేస్తామని ముఖ్యమంత్రి చర్చకు జవాబుగా అన్నారు.

ప్రతిపక్ష సభ్యులు చాలమంది ఎతాగూ త్వరలో కాంగ్రెసులోకి చేరబోతున్నారుగనుక వారు ఈ బిల్లును వ్యతిరేకించబోరని విశ్వసిస్తున్నామని ముఖ్యమంత్రి చలోక్తి విసరారు.

జీవన వివిధ రూపములు

డబ్బు పెట్టుబడి పెట్టడంలో మీరెంత సమర్థులు?

పెద్ద ఆదాయవర్గంలో, వారి తెలివి తేటలు ఇతరులకు చాలా మటుకు ఉపయోగపడే వృత్తి నిపుణులు చాలా మంది ఉన్నారు. సర్జన్లు ప్రాణాలను రక్షిస్తారు; లాయర్లు న్యాయంగా రావలసిన ఆదాయాలను సంపాదించటంలో సహాయం చేస్తారు; వాస్తు శాస్త్రజ్ఞులు సదుపాయంగా ఉండే ఇళ్ళను నిర్మాణం చేస్తారు; ఇంజనీర్లు పరిశ్రమలు, రవాణాలలోనూ సహాయపడతారు; మేనేజర్లు వారి యజమానులకు పుష్కలంగా లాభాలు వచ్చే వ్యాపార సంబంధమైన విషయాలను చూస్తారు.

కాని, స్వంత డబ్బు పెట్టుబడి పెట్టడం వచ్చేటప్పటికి, ప్రాపీణ్యం ఉన్న వీరిలో చాలా మంది తడబడి, విఫలమవుతారు. పెట్టుబడిలో వీరికి తెలిసి ఉన్న అవకాశాలను గురించి సరియైన ఊహ ఉండదు. ప్రస్తుత వస్తువుల నిర్మాణం క్రింద, అతి ఎక్కువ లాభాన్ని తీసుకురాగల పెట్టుబడులను వారు గుర్తించలేరు.

సర్వసాధారణంగా, జీవిత బీమా అతి స్వల్ప లాభాలను తీసుకు వచ్చే పెట్టుబడి అని దురభిప్రాయపడుతూ ఉంటారు. అయినా, సంవత్సరానికి 50,000 రూపాయలు సంపాదిస్తున్న ఒక 30 సంవత్సరాల వయస్సు గల మనిషి విషయంలో, 20,000 రూపాయల లాభాలతో, 20 పాలసీ, సంవత్సరాల ఎండోమెంట్ జీవిత బీమా పెట్టుబడి పెట్టిన డబ్బు మీద సంవత్సరానికి 19.19% పొదుపు నికర ఆదాయం తీసుకురాగలదని నిరూపించబడినది. ఇది ఏ [illegible] విధానాలు సమకూర్చుతు [illegible] ఆదనంగా ఉంది. [illegible] జీవిత బీమా ప్రీమియమ్ [illegible] తగ్గటం, లాభాల [illegible] డబ్బులు తిరిగటం [illegible] రహస్యం [illegible] విధానమూ [illegible] (లేక 20,000 రూపాయలు [illegible] వైశే అది) [illegible] రూపాయలకు పంద శాతం [illegible] తరువాత, 3,000 రూపాయలు [illegible] శాతం పొదుపు, ఇక [illegible] వలపై శాతం పొదుపు, జీవిత [illegible] ప్రీమియమ్‌గాని, ప్రాపిటియ్ [illegible] గాని, పోస్టుఆఫీసులోనూ 10 సంవత్సరాల లేక 15 సంవత్సరాలు [illegible] లేదివ్ ప్లేమ్ దిపాజిట్లో గాని [illegible] పెట్టుబడి పెడితే వస్తువు తగ్గింపు [illegible] జీవిత బీమా ఏజంటుగా [illegible] "వస్తువుల నూతనాలు మరియు జీవిత బీమా" అన్న బ్రోషర్‌ని చూపవలసి అడగండి మీరు అధిక ఆదాయం [illegible] వారిలో ఉన్నట్లయితే, జీవిత బీమా పాలసీ మీకు ఎంతో లాభంతీసుకురాగలదో చూసి మీరు ఆశ్చర్యపడతారు.

Linc

మీ ఒళ్లు నొప్పులు అన్నీ మటుమాయమవుతాయి ఒకే ఒక సారిడన్‌తో

ట్రేడ్‌మార్కు 'కోడ్'



ఒంటినొప్పులు మొదలవగానే ఒక సారిడన్‌ను వేసుకోండి. సారిడన్‌తో మాత్రమే అన్ని ఒళ్ల నొప్పులను త్వరగా పోగొట్టే గుణము ఉంది. అది మీకు ఉత్సాహమును రగిలిస్తూనే, ఒంటి నొప్పులతో కలిగే శ్రమ భారములను పోగొడుతుంది. సారిడన్ యొక్క పాటిలేని తయారీ పద్ధతి గొప్పతనము అదే— రోష్టివారి అంతర్జాతీయ పరిశోధనా ఫలితము. అంతేకాదు. సారిడన్ తలనొప్పి, పంటినొప్పి, వ్యాకుల పాటులో కలిగే నొప్పులను పోగొడుతుంది. ఒకే ఒక బిళ్ల చాలును.

ఒకే ఒక సారిడన్ నొప్పిని పోగొట్టును, నేదదేర్చును, నవోత్సాహమును కలిగించును.

ఆల్కెమైన్ కోడ్ తయారు

విశ్రాంతి పొందండి! చార్మినార్ త్రాగండి.

45 పైసలకు 10

టి ఎస్ టి వయారీ

CHVR-91-156

* సిఫారసు చేయబడిన అధికతమ చిల్లర ధర (స్థానిక పన్నుల అనుసారం)

శ్రీకాకుళం, ఖమ్మం, కడపలో గ్రామీణ పరిశ్రమలు

హైదరాబాద్, జనవరి 27 : అయిదవ పంచవర్ష ప్రణాళిక కాలంలో కడప, ఖమ్మం, శ్రీకాకుళంలో నెలకొల్పే గ్రామీణ పరిశ్రమల పథకాలను మూడింటిని ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం కేటాయించింది. శాసన సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా పరిశ్రమల మంత్రి శ్రీ పి. బసిరెడ్డి పై విషయం చెప్పారు.

1962 లో గుంటూరు, నల్గొండ, అనంతపురంలోను; 1971—72 లో కరీంనగర్‌లోనూ అలాంటి గ్రామీణ పరిశ్రమల పథకాలు మంజూరు చేశారు.

గ్రామీణ ప్రాంతాలలో అన్ని రకాల లఘుపరిశ్రమల ప్రోత్సహించడం పై పరిశ్రమల విస్తారులోగల ఉద్దేశ్యంగా మంత్రి పేర్కొన్నారు.

తెనాలిలో గిడ్డంగులకు స్థల సేకరణ

హైదరాబాద్, జనవరి 27 : గుంటూరు జిల్లా తెనాలిలో గిడ్డంగి నిర్మాణానికి స్థల సేకరణకు రాష్ట్ర గిడ్డంగి సంస్థ కృషి చేస్తోందని మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు శాసన మండలిలో శ్రీ కె. లోకయ్య ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

1972—73 లో గిడ్డంగుల నిర్మాణానికి ప్రభుత్వం చేబట్టిన కార్యక్రమం గురించి మంత్రి వివరిస్తూ మెట్పల్లి, కేశ జగిత్యాల, హుజూర్‌నగర్, ఆముదాలవలస లలో గిడ్డంగుల నిర్మాణ కార్యక్రమం చేబట్టినట్లు, ఏలూరులో గిడ్డంగుల కొనుగోలు జరిగినట్లు చెప్పారు.

నిబంధ రాజ్యాల సమైక్యత అవసరం

న్యూఢిల్లీ, జనవరి 27 : ప్రపంచం నేడు తీవ్ర పరిణామాలు రాగల క్లిష్ట సమస్యలను ఎదుర్కొంటున్నదని వీటికి వెంటనే పరిష్కారం కనుగొనకపోతే ప్రపంచం పురింతగా దాపురించే అధ్వాన్న పరిస్థితిని నివారించలేదని భారత్, యుగోస్లావియాలు అందోళన ప్రకటించాయి.

టిటో గౌరవార్థం రాష్ట్రపతి శ్రీ వి. శ్రీ గిరి మొన్న ఇక్కడ విందు చేశారు.

ప్రస్తుత సమయంలో నిబంధరాజ్యాలు నిసముభపాత్రి వహించవలసి ఉన్నదని; చిన్న దేశాలు తమ ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలను రక్షించుకొనాలంటే నిబంధ రాజ్యాలమధ్య సమైక్యత అవసరమని ఇదరు నాయకులు నొక్కి చెప్పారు.

ఇకముందు నిబంధ రాజ్యాలు తమ కార్యకలాపాలను తీవ్రతరం చేయాలని సమస్యల అనేకంగా ఉన్నందున తాత్సారం చేయవీల లేదని వీరు హెచ్చరించారు.

అప్పర్ ప్రైమరీ స్కూళ్ల ప్రధాన ఉపాధ్యాయులుగా బిఇడిలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 27 : అప్పర్ ప్రైమరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులుగా ట్రైనింగ్ పొందిన పట్టభద్రులను నియమించాలని నిబంధన లేకపోయినా, విద్యాప్రమాణాలను పెంపొందించాలన్న లక్ష్యంతో కొన్ని అప్పర్ ప్రైమరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులుగా బి. ఇ.డి లను నియమించడం జరిగిందనీ, క్రమేణా అన్ని అప్పర్ ప్రైమరీ పాఠశాలలకు ప్రధానోపాధ్యాయులుగా బి.ఇ.డి. లను నియమించడానికి కృషి జరుగుతున్నదనీ, నిధులనుబట్టి దశలవారీగా ఈ కార్యక్రమం అమలు జరుపుతున్నామనీ విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు మొన్నపాయంత్రం శాసన మండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

శ్రీ భుజంగరావు అడిగిన ప్రశ్నకుమంత్రి సమాధానమిస్తూ రాష్ట్రంలోని వివిధ మేనేజ్‌మెంట్ల క్రింద 2919 అప్పర్ ప్రైమరీ పాఠశాలలు కలవన్నారు. ఇంతవరకు 1169 అప్పర్ ప్రైమరీ పాఠశాలలకు ట్రైనింగ్ పొందిన పట్టభద్రులు ప్రధానోపాధ్యాయులుగా ఉన్నారని మంత్రితెలిపారు.

శ్రీ కొల్లూరికోటేశ్వరరావు ప్రశ్నకు విద్యామంత్రి సమాధానమిస్తూ ప్రధానోపాధ్యాయులకు భత్యాలు పెంచడం ప్రస్తుత ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా కష్టమని తెలిపారు.

శ్రీ డి. సూర్యప్రకాశరెడ్డి అడిగిన మరొక ప్రశ్నకు విద్యామంత్రి బదులు చెబుతూ రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు ఇవ్వబడుతున్న అదనపు కరువుభత్యం కళాశాల అధ్యాపకులందరికీ ఇవ్వడం జరుగుతోందని మంత్రి చెప్పారు.



SISTA'S-CIL-215 TEL

ధైమెట్ 10-జి



ఆమూలాగ్రంగా రక్షణ సమకూరుస్తుంది.

ఎందుకంటే, క్రిమి కీటకాదులు మీ పంటన పాడు చేసి ఊహింపరాని నష్టం కలిగించే ముందే, మీ పంట రక్షణకు కావలసిన ముఖ్యావసరాలను ధైమెట్ 10-జి సాధ్యం చేయగలదు గనుక.

ధైమెట్ 10-జి అసాధారణమైన, క్రిమివిధముల పని గెలది—క్రమమైన, మితిమైన పొగతో కూడినది. అది చాలా కాలము ఎడతెరిపి లేకుండా శక్తివంతమైనది. ఇది వాతావరణ పరిస్థితులకు మార్పు చెందదు. ఒక్కసారి దీనిని వాడారంటే-తెగుళ్ళ నుండి విముక్తి పొందినట్లే!

సయనమిడ్—వ్యవసాయ రసాయనిక రంగంలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన పేరు.



ధైమెట్ 10-జి వాడి చూడండి—ప్రతి వ్యవసాయదారుడు ఎదుర్కొనే తెగుళ్ళ సమస్యలకు సమస్యలుమలో అల్పమైన పరిష్కారం.

CYANAMID

సయనమిడ్ ఇండియా లిమిటెడ్
వ్యవసాయ విభాగం
పో. ఆ. బాక్సు 9109, బొంబాయి 400 025.
రిజిష్టర్డ్ ట్రేడ్ మార్కు ఆఫ్ అమెరికన్ సయనమిడ్ కం., న్యూ యార్క్, యు.ఎస్.ఎ.

స్టాకిస్టులు : ఇన్ ఫర్ ఏజన్సీస్,
3-5-822, హైదర్‌గుడా, హైదరాబాద్-1.
పోస్టు బాక్సు నెం. 384,
ఏలూరు రోడ్, విజయవాడ-1.

పంచాయతీరాజ్ సంస్థల్లోని సిబ్బందికి పింఛన్ సౌకర్యం

హైదరాబాద్, జనవరి 27 : పంచాయితీ రాజ్య సంస్థలలోని ఉపాధ్యాయేతర సిబ్బందికి కుటుంబపింఛను సౌకర్యం ఈ నెల ఆరంభం నుంచీ వర్తింప జేస్తూ ప్రభుత్వం త్వరలో ఉత్తర్వు జారీ చేస్తుందని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు మొన్న శాసన మండలిలో చెప్పారు.

శ్రీ బి. కృష్ణమోహన్ ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి బదులు చెబుతూ ఆయన ఈ విషయం తెలియజేశారు.

శ్రీ పి. భుజంగరావు (ఉపాధ్యాయ) శ్రీ కె. కోటేశ్వరరావు (ఉపాధ్యాయ) ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి సమాధానంగా విద్యా శాఖామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు సెకండరీ గ్రేడ్ బి. ఇ. డి. ఉపాధ్యాయులకు సెలక్షన్ గ్రేడ్ ఈ ఏడాది ఏప్రిల్ నుంచి అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు.

1969 మార్చి నుంచి ఈ గ్రేడు వారికి ఇవ్వటం అందులో ఉన్న అదనపు ఆర్థికభారం దృష్ట్యా సాధ్యంకాదని కూడా ఆయన తెలియజేశారు.

వాల్తేరు డివిజన్‌లో పెక్కు రైళ్లు రద్దు

విశాఖపట్నం, జనవరి 27 : వాల్తేరు లోకోసిబ్బందిలో 182 మంది అస్వస్థత సాకులో పనికి హాజరు కాలేదు. దానితో ఆగ్నేయ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ ప్రాంతీయ సైనిక దళం సహాయం కోసం కబురు పెట్టారు.

ఖరగ్‌పూర్ శిక్షణ కళాశాల నుంచి 15 మంది డ్రయివర్లపై నేరారోపణ జరిగింది. లోకో సిబ్బంది చర్య మూలంగా వాల్తేరు రాయచూర్ ప్యాసెంజర్‌ను, వలాసా వాల్తేరుప్యాసింజర్‌ను మొన్నటి నుంచి రద్దు చేశారు.

పూరీ—హైద్రాబాద్ ప్యాసింజర్ (47, 48)లు వాల్తేరు వరకు నడుస్తాయి. పూరీ—సికింద్రాబాద్, పూరీ మద్రాసు ఎక్స్‌ప్రెస్‌లను నడపడానికి ప్రయత్నిస్తామనిడివిజనల్ సూపరింటెండెంట్ చెప్పారు. (స్వ.వి)

సాంకేతిక రంగంలో 28 మందికి అవార్డులు

న్యూఢిల్లీ, జనవరి 27 : సాంకేతిక రంగంలో కొత్తవాటిని కనుగొన్నందుకు, దిగుమతి ప్రత్యామ్నాయ పద్ధతులను కనుగొన్నందుకు 28 మంది వ్యక్తులకు నాలుగు సంస్థలకు రిపబ్లికు దినోత్సవం సందర్భంగా అవార్డులు యిచ్చారు. ఏడుగురు వ్యక్తులకు మొత్తం రూ 8 వేల రూపాయిల నగదు బహుమతులను యిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లోని సిరిపూర్ మిల్లుల సాంకేతిక వ్యవహారాల సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.డి. మిశ్రాకు రూ 2500 నగదు బహుమతి లభించింది. మెంతుల నుంచి ఫ్యాక్టులెంట్ అనే పదార్థాన్ని తయారు చేసేందుకు ఈయన కొత్తపద్ధతిని కనిపెట్టారు. అదే విధంగా పశువుల గర్భంలోని చర్మపు పొరలను వినియోగించేందుకు కొత్త పద్ధతిని కనిపెట్టిన మద్రాసు చర్మ పరిశోధన సంస్థకు చెందిన డాక్టర్ కె. స్కారియా, శ్రీ టి. ఎస్. శ్రీనివాసన్, ఎస్. కె. బరత్‌లకు ఉమ్మడిగా 1500ల నగదు బహుమతిఇచ్చారు.

మద్రాసులోని హెచ్‌ఎంటి పరిశ్రమలకు చెందిన శ్రీ ఎ. ఎల్. నారాయణరావుకు టెలిఫోన్ స్థంభాల విడిభాగం కొత్తదానిని కనుగొన్నందుకు 500 రూపాయిల బహుమతి యిచ్చారు.

నలుగురికి వీర చక్ర బహుమతులు

న్యూఢిల్లీ, జనవరి 27 : యుద్ధంలో వీరమరణం పొందిన నలుగురు విమానదళం అధికారులకు వీరచక్ర బహుమతులు ఇవ్వడానికి రాష్ట్రపతి ఆమోదించారు. వీరు వింగ్‌కమాండర్ హెచ్. ఎస్. గిల్, స్క్వాడ్రన్ లీడర్ ఎం. కె. జైన్, ఫ్లయిట్ లెఫ్టినెంట్ జి. ఎస్. రాయ్, ఫ్లయింగ్ ఆఫీసరు సుదీర్ త్యాగి.

ధైర్య సాహసాలు ప్రదర్శించినందుకు సైనిక దళాలలోని 163 మందికి రాష్ట్రపతి 26న బహుమతులు అందజేస్తారు.

8 పరమవిశిష్ట సేవాపతకాలు, మూడు కీర్తిచక్రాలు, 28 అతివిశిష్ట సేవాపతకాలు, ఒక వీరచక్ర, 14 శౌర్య చక్రాలు, 20 సేవ పతకాలు, అరు ఎస్. ఎ. ఎ. సేవపతకాలు, 28 వాయుసేన పతకాలు, 52 విశిష్ట సేవా పతకాలు బహూకరించబడతాయి.

200 మందికి పోలీసు పతకాలు బహూకరించబడతాయి. 20 మందికి రాష్ట్రపతి పోలీసు, అగ్నిమాపక దళం పతకాలనుబహూకరిస్తారు.

—— :o: ——

కింగ్‌కోటి కొనుగోలుకు ప్రభుత్వ సంకల్పం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 27 : కింగ్‌కోటిని స్వాధీనం చేసుకోవాలన్న ఆలోచనను గృహనిర్మాణ మండలి విరమించు కున్నదనీ, అయితే రాష్ట్ర ప్రభుత్వం దానిని కొనుగోలు చేయాలని ఆలోచిస్తున్నదనీ మంత్రి శ్రీ లుకలాపు లక్ష్మణదాసు శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

శ్రీ డి. సూర్యప్రకాశరెడ్డి ప్రశ్నకుమంత్రి సమాధానమిస్తూ పై విధంగా అన్నారు. గృహనిర్మాణమండలి దీనికొనుగోలుయత్నం ఎందుకు విరమించు కున్నదని దీనికి న్యాయసంబంధమైన కారణాలు ఏమైనా ఉన్నాయా అనీ, లటువంటివి ఉండే పక్షంలో ప్రభుత్వం మాత్రం దీనిని ఎందుకు కొనుగోలు చెయ్యాలనీ సభ్యులు ప్రశ్నించారు.

మంత్రి దీనికి సమాధానమిస్తూ ప్రభుత్వం ఏటూరు. 20 లక్షలు దాకా భవనాలకు అద్దెలు చెల్లిస్తున్నదనీ, దీనికొనుగోలువల్ల కొంత అద్దెలు తప్పుతాయనీ, అందుచేత దీని కొనుగోలుకు సంకల్పించామనీ, న్యాయసంబంధమైన అంశాలేవైనా ఉంటే వాటిని పరిశీలించిన తరువాతనే నిర్ణయం తీసుకుంటామనీ తెలిపారు.

కింగ్‌కోటీలో సెంట్రల్ యూనివర్సిటీ పెడతారా?అని అడుగగా, కొన్ని తరువాత ఏమి చెయ్యాలన్న విషయం ఆలోచించడం జరుగుతుందని మంత్రి అన్నారు.

మళ్లీ వచ్చాడు !

శభాష్ శత్రువుని నిన్నా!

షరారత్

లోష్టమదీ కలర్

కలుసుకోండి !

విజయవాడ — శ్రీనివాసలో

కొత్తచిత్రాలతో పోటీపడుతున్నాడు!

రూ 15/- లలోనే రేడియో

మా నావల్‌స్కీన్ కింద మీరు బ్యాటరీ సెల్సుతో పనిచేసే పాకెట్ ట్రాన్సిస్టర్ పొందవచ్చు. పిల్లలు జపాన్‌లో తయారు చేయబడినవి. వార్తలు, సంగీతం వినండి. ప్రపంచంలో ఎక్కడైనను స్థానికంగా పోస్టేజి రు. 3/— వి.పి.పి పార్సిల్‌కు వ్రాయండి. ఆమోదింపబడకపోతే ధర తిరిగి చెల్లించబడుతుంది. బంగీసుతో వ్రాయండి.

BUNTY RADIOS (B-23)
DURGIANA, AMRITSAR



రుచినిచ్చే విల్స్ ఫ్లేక్‌కై సమయమిది

నాణ్యతయే ప్రధానం. విల్స్ ఫ్లేక్ ప్రశస్తమైన, పరిపూర్ణత పొందిన వర్జీనియా పొగాకులతో, మీకు సంతృప్తి నిచ్చేలా రుచిగా తయారు చేయబడింది. పూర్తిగా అందజేసే ఫిల్టర్‌తో. అందువల్లనే విల్స్ ఫ్లేక్ విజేత.

గరిష్ఠ ధర
రూ. 1.9లకు 20; 98 పై. కు 10
స్థానిక పన్నులననుసరించి

రుచినిచ్చే విల్స్‌ఫ్లేక్
ఇప్పుడు మీలో బాగా చెల్లేది కూడా!

ఇండియా టొబాకో కంపెనీ లిమిటెడ్ వారి శ్రేష్ఠమైన తయారీ.

WFF 7834.1



సున్నా కనిపెట్టకముందు ప్రపంచమంతా ఒక పెద్ద సున్నా

భారతదేశము సున్నాను ప్రవేశపెట్టింది. ఈ అంకెను సంస్కృతములో శూన్య అంటారు. అంటే శూన్యము అని అర్థము. సున్నాను ఆధునిక పద్ధతిలో వాడిన మొదటి దేశము భారతదేశము. శిలపై చెక్కిన వ్రాత నుండి మొట్టమొదటి ప్రమాణము క్రీ॥ శ॥ 800 నుండి కనిపిస్తోంది. కాని సున్నా ఉపయోగము ఎన్నో శతాబ్దముల ముందుగనే ఉన్నదనుటకు భారతీయ మత గ్రంథములలో సాక్ష్యముంది.

ఈ రంగము మరియు యితర రంగములలో భారతీయ విజ్ఞానము ప్రపంచ ప్రగతికి మెరుగులు పెట్టింది. ప్రజా జీవితమును అభివృద్ధి పరచు ఆ పారంపర్యతను ఎల్ & టిలో మేము పారిశ్రామిక అభివృద్ధి ద్వారా ఎరతెగకుండా నెరపేస్తున్నాము. స్టీల్, సిమెంట్, ఫెర్టిలైజర్, పేపర్ మరియు పల్ప్, స్యుగ్రియర్ వంటి అన్ని ముఖ్య పరిశ్రమలకు కావలసిన ప్లాంటు మరియు ఉపకరణములను మేము డిజైనుచేయుట, తయారుచేయుట మరియు నెలకొల్పుట చేస్తున్నాము. లోయో ఇంజినీరింగ్, స్టాంప్ ప్రాగెట్టి, జాంట్రీస్ అండ్ గార్నో, దేవి నవర్ గ్యాస్ వంటి అగ్రగణ్యమైన కంపెనీలు భారతదేశములో మరియు విదేశములో పూర్తి ఇంజినీరింగ్, తయారు మరియు నిర్మాణ సర్వీసులను మమ్మల్ని సంప్రదిస్తున్నారు.

మేము ఎవరమో చెప్పమంటారా ? మేము వివిధ పారిశ్రామిక రంగములో ఘనమైన సంస్థగా పేరొంది, అభివృద్ధి పొందుతున్న ప్రపంచ పరిశ్రమలకు చేయూతనిచ్చుటకు వీలుగా నెలకొల్పబడి ఉన్నాము. మా సర్వీసుయొక్క ఘనత భారతదేశమంతటా గల మా వివిధ ఆఫీసులో పనిచేయు 10,000 మందికి పైగాగల ఉద్యోగుల ఉత్కర్షాభివృద్ధి నైపుణ్యము మీద ఆధారపడి ఉంటుంది.

లార్సెన్ అండ్ టూబ్రో లిమిటెడ్
పి. ఒ. బాక్స్ 278, బొంబాయి 400 038

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.